RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 70 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | మంగళవారం, సెప్టెంబర్,2, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 70 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Tuesday, September,2, 2025 | PAGES : 8 RS : 4 /- |




## పుతిన్‌ను కలవడం ఎప్పుడూ
# ఆనందమే
### ఫొటోలు షేర్ చేసిన మోదీ

తియాన్‌జిన్: షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సమావేశం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య ఆత్మీయ సమావేశం జరిగింది. చైనాలోని తియాన్‌జిన్ నగరంలో ప్రారంభమైన ఈ సదస్సులో ఇరువురు నేతలు ఎదురుపడినప్పుడు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. కరచాలనం చేసుకున్న అనంతరం ఇద్దరూ ఆలింగనం చేసుకుని తమ స్నేహబంధాన్ని చాటుకున్నారు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అధ్యక్షతన జరుగుతున్న ఈ ఎస్‌సీఓ సదస్సుకు హాజరైన మోదీ, పుతిన్ కాసేపు ఏకాంతంగా మాట్లాడుకున్నారు. చిరునవ్వులు చిందిస్తూ ఇరువురూ జరిపిన సంభాషణ అక్కడున్న వారిని ఆకర్షించింది. అనంతరం ఇద్దరు నేతలు కలిసి చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు.

## ఆత్మప్రబోధానుసారం ఓటేయండి చంద్రబాబు, జగన్, పవన్‌లకు సిఎం రేవంత్ పిలుపు

హైదరాబాద్,తెలంగాణ దిశ : ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని పార్టీలు, రాజకీయా లకు అతీతంగా ప్రకటించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండియా కూటమి ఆలోచనను ఆయన గౌరవించారని చెప్పారు. హైదరాబాద్‌లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డితో కలిసి సీఎం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికకు అంత్యంత ప్రాధాన్యత ఉంది. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్‌ల్లు రద్దు చేయాలనే ఎజెండాతో ఎన్డీయే అభ్యర్థిని పెట్టింది. రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఇండియా కూటమి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని బరిలోకి దింపింది. ఎన్నికలు, రాజకీయాలు, వివాదాలపై ఎప్పుడైనా మాట్లాడుకోవచ్చు. కానీ.. తెలుగువాడికి ఇప్పుడొక అవకాశం వచ్చింది.



## తెలుగువాడిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని
# బలపర్చాలి



## అఫ్ఘానిస్థాన్‌లో భారీ
# భూకంపం
### విపత్తు కారణంగా 622 మంది మృత్యువాత మరో 1500 మంది వరకు క్షతగాత్రులు

కాబూల్: అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది. పాకిస్థాన్ సరిహద్దులోని కునార్ ప్రావిన్స్‌లో రిక్టర్ స్కేల్‌పై 6.0 తీవ్రత నమోదైంది. ఈ ఘోర విపత్తు కారణంగా 622 మంది మరణించినట్లు- ఆ దేశ అధికారిక మీడియా సంస్థ రేడియో టెలివిజన్ అఫ్గానిస్థాన్ వెల్లడించింది. మరో 1500 మంది వరకు గాయపడినట్లు- తెలిపింది.యూఎస్ జియోలాజికల్ సర్వే వివరాల ప్రకారం..నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు- వెల్లడైంది.8 కిలోమీటర్ల లోతులో అది కేంద్రీకృతమై ఉంది. ఆదివారం అర్ధరాత్రి 11.47 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించినట్లు- అధికారులు తెలిపారు. ఘోర విపత్తు కారణంగా కునార్ ప్రావిన్స్ తీవ్రంగా ప్రభావితమైనట్లు సమాచా రం. భూకంప తీవ్రతకు సంబంధించిన పలు వీడియో లు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.



## మళ్లీ తెలంగాణలో
# అతి భారీ వర్షాలు
### ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన వాతావరణశాఖ..!

హైదరాబాద్,తెలంగాణ దిశ : తెలంగాణలో రాగల నాలుగురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఈశాన్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం సగటున సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని.. ఎత్తుకు వెళ్లే కొద్దీ నైరుతి వైపునకు వంగి ఉందని.. దాని ప్రభావంతో రాబోయే 24గంటల్లో ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ఉత్తర ఒడిశా తీర ప్రాంతం, వాయువ్య బంగాళాఖాతంలో సగటున సముద్రమట్టానికి1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల విస్తరించి ఉందని.. మయన్మార్ తీరం నుంచి ఉత్తర ఒడిశా వరకు ఉన్న ద్రోణితో కలిసిపోయిందని వాతావరణశాఖ వివరించింది. ఈ క్రమంలో తెలంగాణలో సోమవారం భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, పెద్దపల్లి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.




## సిబిఐ విచారణకు
# భయపడేది లేదు

- రాహుల్ వద్దన్న సిబిఐ రేవంత్‌కు ముద్దు
- ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు
- గోదావరి జలాలపై బాబుతో కలసి కుట్ర
- మీడియా తో రేవంత్‌పై మండిపాటు

హైదరాబాద్,తెలంగాణ దిశ: కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నివేది కను ఆదివారం ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన సందర్భంగా ప్రభుత్వ, విపక్షాల మధ్య మాటల యు ద్ధం జరిగింది. ఒకరిపై ఒకరు పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఈ కేసును సిబిఐకి అప్పగిస్తామని అన్నారు. అయితే ఈ విషయంపై బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ మండిప డ్డారు . 'ఎక్స్' వేదికగా ఆయన సిఎం రవంత్, కా ంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై సెటర్లు వేశారు. తెలంగాణలో కరెన్సీ మేనేజర్(సిఎం) కాళేశ్వరం కేసును సిబిఐకి అప్పగిస్తారట. గతంలో రాహుల్ గాంధీ దర్యాప్తు సంస్థలను ప్రతిపక్షాలను అంతం చేసే సెల్స్ అని అన్నారు. మిస్టర్ గాంధీ మీకు తెలుసా.. మీ సిఎం ఏం చేస్తున్నారో..?ఇలా ఎంత బెదిరించినా.. భయ పడేది లేదని. రాజకీయంగా, న్యాయపరంగా పోరాటం చేస్తాం. ప్రజలపై,న్యాయ వ్యవస్థపై మాకు నమ్మకం ఉందని కెటిఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీంతో పాటు గతంలో రాహుల్ చేసిన పోస్టకి సంబంధించిన స్క్రీన్ షాట్‌ను ఆయన జత చేశారు. ఇదిలావుంటే కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ సాకుతో చంద్రబాబు, మోదీలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి భారీ కుట్ర పన్నుతున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు ఆరోపించారు. సీబీఐ విచారణ పేరుతో కేవలం కేసీఆర్, బీఆర్‌ఎస్ మీదనే దాడి జరగడంలేదన్న కేటీఆర్.. తెలంగాణ వరప్రదాయిని అయిన కాళేశ్వ రంప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి మన గోదావరి జలాలను ఆంధ్రకు తరలించే కుతంత్రాలకు ఆముగ్గురు తెరతీశారని మీడియా వద్ద విమర్శిం చారు. తెలంగాణ గొంతుకగా ఉన్న కేసీఆర్, బీఆర్‌ఎస్ లను లేకుండా చేసి తెలంగాణపై తిరిగి తమ ఆధిపత్యాన్ని నిలబెట్టు-కునేందుకు ప్రయ త్నిస్తున్నారని కేటీ-ఆర్ మండిపడ్డారు.

## కాళేశ్వరంపై సిబిఐ విచారణ
### శాసనమండలిలో బిఆర్‌ఎస్ ఆందోళన



హైదరాబాద్,తెలంగాణ దిశ : కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణకు ఇవ్వడాన్ని నిరసరగా శాసన మండలిలో బీఆర్‌ఎస్ సభ్యులు ఆందోళన నిర్వహిస్తున్నారు. చైర్మన్ పోడియాన్ని ముట్టడించిన ఎమ్మెల్సీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తున్నారు.మండలి కార్యకలాపాలను అడ్డుకున్నారు.జై తెలంగాణనినాదాలతో మండలిని హోరెత్తించారు. కాళేశ్వ రంనివేదిక ప్రతులను చించి చైర్మన్‌పైకి విసిరి నిరసనవ్యక్తం చేశారు. రాహుల్‌కు సీబీఐవద్దు, రేవంత్‌కు సీబీఐ ముద్దు,రాష్ట్రాన్ని బాగుచేస్తే సీబీఐ కేసులా.. సిగ్గుసిగ్గు, బడేభాయ్.. చోటేభాయ్ ఏక్ హై..కాళేశ్వరం రిపోర్ట్ ఫేక్ హై, వియ్ వాంట్ జస్టిస్ అంటూ అంటూ నినాదాలు చేసారు.



## హైకోర్టులో కెసిఆర్, హరీష్ రావులకు
# చుక్కెదురు
### సిబిఐ విచారణ జరపకుండా ఆపలేమన్న కోర్టు

హైదరాబాద్,తెలంగాణ దిశ : హైకోర్టులో కెసిఆర్, హరీష్ రావులకు మరోమారు చుక్కెదురయ్యింది. కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఆపాలని ప్రభుత్వాన్ని ఆదేశించలేమని తెలంగాణ హైకోర్టు తెలిపింది.కాళేశ్వరం నివేదికపై హైకోర్టులో కేసీఆర్, హరీశ్ మరోసారి మెన్షన్ చేశారు . కాళేశ్వరంపై విచారణను సీబీఐకి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని.... రేపటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పిటిషన్ లో తెలిపారు హరీశ్ తరపు న్యాయవాదులు. ఈ పిటిషన్ నుఅత్యవసరంగా విచారించాలని కోరారు. ఈ సందర్బంగా విచారణ జరిపిన హైకోర్టు హరీశ్ పిటిషన్ పై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించింది. సీబీఐవిచారణను ఆపాలంటూ ప్రభుత్వాన్ని తాము ఆదేశించలేమని తెలిపింది. ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమంది. తదుపరి విచారణను సెప్టెంబర్ 2కి వాయిదా వేసింది. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ ఎంక్వైరీ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ పై ఆదివారం అసెంబ్లీలో 10గంటల పాటు-సుదీర్ఘ చర్చ అనంతరం సంచలన ప్రకటన చేశారు. కాళేశ్వరం కమిషన్ నివేదికలో ఎన్నో విచారణార్హ మైన అంశాలు, అంతర్రాష్ట్ర వ్యవహారా లు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఉన్నందున సీబీఐ విచారణకు అప్పగిస్తున్నట్టు తెలిపారు.



## ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు
# రాంపెల్లి కిష్టయ్య మృతి
### -అధికారిక పుష్పాంజలి ఘటించిన అధికార యంత్రాంగం

మంథని,,తెలంగాణ దిశ : మంథని పట్టణానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, రిటైర్డ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ అఫ్ స్కూల్స్ రాంపెల్లి కిష్టయ్య (98)ఆదివారం రాత్రి మృతి చెందారు. రాంపల్లి కిష్ట య్య దేశ స్వతంత్రం కోసం బ్రిటిష్ వారితో, నిజం రజాకార్లకు వ్యతిరేకం గా పోరాటం నిర్వహించారు. భారత యూనియన్లో హైదరాబాద్ రాష్ట్రాన్ని చేర్చాలని సాగిన పోరాటంలో ఆయన రెండేళ్లు అజ్ఞాతంలో ఉన్నారు. సుభాష్ చంద్రబోస్ పోరాట స్ఫూర్తితో మహా రాష్ట్రలోని చాందాలో శిక్షణ పొందా రు. గులుకోట శ్రీరాములు ఆధ్వర్యంలో నడిచిన క్యాంపులో పనిచేశారు. ఇండియన్ యూనియన్ ఆధ్వర్యంలో గెరిల్లా, ఐఎన్‌ఏ శిక్షణపొంది పోలీ స్టేషన్లు, నాకాలపై దాడులు చేస్తూ రోజుల తరబడి దట్టమైన అడవుల్లో కిష్టయ్య తలదాచుకున్నారు. మంథనికి చెందిన ఈ స్వాతంత్ర్య యోధుడు ప్రస్తుతం హైదరాబాద్ లో వృద్ధాప్యం కారణంగా మృతి చెందారు.

# సీపీఎస్ వద్దు... యూపీఎస్ వద్దు... బేషరతుగా పాత పెన్షన్ విధానం అమలు చేయాలి : టీజేఏసీ




**మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 01, (తెలంగాణ దిశ) :**దేశ వ్యాప్తంగా పెన్షన్ విద్రోహ దినం భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం, ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ ను వ్యతిరేకించారు. ఈ సందర్భంగా సీపీఎస్ మాకొద్దు, యూపీఎస్ మాకొద్దు, పాత పెన్షన్ విధానం మాత్రమే కావాలి అంటూ ఉద్యోగులు గర్జించారు. నినాదాలతో కలెక్టరేట్ ప్రాంగణం మార్మోగింది.ఈ సభలో టీజేఏసీ చైర్మన్ బి. రవిప్రకాశ్ మాట్లాడుతూ ఉద్యోగుల కష్టార్జిత భవిష్యత్ భద్రతను బలిగొట్టే సీపీఎస్, యూపీఎస్ వంటి విధానాలను అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. 2004కు ముందు ఉద్యోగులకు వర్తించిన పాత పెన్షన్ విధానం ఉద్యోగుల నిజమైన హక్కని అన్నారు. అదే విధానం మాకు కావాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలన్నారు. ఉద్యోగుల పోరాటం ప్రారంభమైనని, జంగ్ సైరన్ మోగిందని%ా% ఇది ఆగదన్నారు. మరింత గట్టిగా మ్రోగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న ఉద్యమ స్ఫూర్తి ప్రతి ఒక్క ఉద్యోగిలో ఇంకా రగుల్తానే ఉందన్నారు. ఆ స్ఫూర్తిని ప్రభుత్వం మరచిపోకూడదన్నారు. మళ్లీ అవసరం వచ్చింది కాబట్టి అదే ఉద్యమ స్ఫూర్తితో టీజేఏసీ ఆధ్వర్యంలో సీపీఎస్‌ను రద్దు చేయించుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఈజేఏసీ కన్వీనర్, టీజీఓ అధ్యక్షుడు జి. వినోద్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామమోహన్, టీజీఓ కార్యదర్శి కురుమూర్తి, ట్రెసా అధ్యక్షుడు సుధాకర్, ఉపాధ్యక్షుడు రవీందర్, ఎస్ టియుటిఎస్ తరపున బి.వెంకటేశ్వర్లు, యు. విట్టల్, జె.ప్రేమ్‌కుమార్, టీఎస్ యుటిఎఫ్ నుంచి జయసింహారెడ్డి, మధన్‌రెడ్డి, టియుటిఎఫ్ నుంచి రాజు, శ్రీనివాస్‌రెడ్డి, టిపిటిఎఫ్ నుండి రాఘవేందర్, టీఎన్జీఓఎస్ కార్యదర్శిబి భరతకుమార్, కోశాధికారి శేష సాయి గిరికాంత్, జాయింట్ సెక్రటరీ అశ్విని,సుధీర్, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షుడు కార్తిక్, కార్యదర్శి కిషోర్, ఖజాంచి అక్షయ్, లక్ష్మీ ప్రసన్న, చందు, లక్ష్మయ్య, మేడ్చల్ యూనిట్ అధ్యక్షుడు శ్రీనివాస్ శామీర్‌పేట్ యూనిట్ అధ్యక్షుడు రవి యాదవ్, మల్కాజ్గిరి యూనిట్ కార్యదర్శి అరుణ,కుత్బుల్లాపూర్ యూనిట్ అధ్యక్షురాలు నసీమ, ఖజాంచి సత్యజ్యోతి, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ప్రతినిధి మనిక్యం అలాగే క్లాస్-ఫోర్ ఉద్యోగుల తరపున శ్రీనివాస్, మల్లరెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో పూజలు...

## - కోలాహలంగా నిమజ్జనం...



గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కాప్రా బంజారా కాలనీలోని భాగ్యనగర్ ఉత్సవ సమితి కో కన్వీనర్ శిరీష సురేష్ నాయక్ నివాసంలో ప్రతిష్టించిన గణనాధునికి ఐదు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.కాలనీ వాసులతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురిని ఘనంగా సన్మానించారు.

భాగ్యనగర్ ఉత్సవ సమితి కో కన్వీనర్ సురేష్ నాయక్ మాట్లాడుతూ గణనాధుని కృపతో ప్రతిఒక్కరు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గణనాధుని కోలాహలంగా ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు.

- (కాప్రా, తెలంగాణ దిశ)

# కాంగ్రెస్ కుట్రల నుండి కాళేశ్వరాన్ని కాపాడుకుందాం!

## - లేకుంటే మరోసారి తెలంగాణ ఎడారి అవుతుంది





**భువనగిరి, సెప్టెంబర్ 01, (తెలంగాణ దిశ) :**కాంగ్రెస్ కుట్రల నుంచి కాళేశ్వరాన్ని కాపాడుకుందామని బిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ - బీజేపీల కుట్రలను నిరసిస్తూ సోమవారం టిఆర్ఎస్ శ్రేణులు ప్రిన్స్ చౌరస్తాలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ - బీజేపీలు కలిసి ఎన్ డిఎస్ఎ రావడం నుంచి, ఘోష్ కమీషన్ ఏర్పాటు, దాని దొల్ల రిపోర్టు, నిన్న అసెంబ్లీలో చర్చ, చివరికి సీబీఐ ఎంక్వైరీ వరకు ఇవన్నీ కూడా కేసీఆర్, కాళేశ్వరం, బీఆర్ఎస్ ను బద్నామ్ చేసే కుట్ర అని తేలిపోయిందన్నారు. సీబీఐ అంటే కాంగ్రెస్, బీజేపీ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్ మెంట్ గా మారిపోయిందన్నారు. మీరెన్ని కక్ష పూరిత రాజకీయాలు చేసిన ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపైన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పైన బీజేపీ, కాంగ్రెస్ చేస్తున్న అసత్య ఆరోపణలను ప్రతి ఒక్కరు తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ ప్రజలు కోసం, తెలంగాణ రైతుల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేశారని అన్నారు. అసెంబ్లీ సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు మైక్ ను 30 నుండి 40 సార్లు కట్ చేసి మాట్లాడించక పోవడం విచారకరమన్నారు. అసెంబ్లీలో బీజేపీ మాత్రమే కాళేశ్వరం రిపోర్టు పైన సీబీఐ విచారణ కోరిందని అన్నారు. తట్టెడు మట్టిని కూడా తీయని ఈ ప్రభుత్వం బిఆర్ఎస్ నేత కేసిఆర్ ను బద్నాం చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇప్పటికైనా బిజెపి కాంగ్రెస్ పార్టీలు తమ వైఖరిని మార్చుకొని పక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి హెచ్చరించారు.



# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో

# పిల్లలతో తల్లిదండ్రుల పాదపూజ






కుషాయిగూడ, సెప్టెంబర్ 01, (తెలంగాణ దిశ) :భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ నియోజకవర్గ కన్వీనర్ చల్లా ప్రభాకర్ ఆధ్వర్యంలో సోమవారం కుషాయిగూడ శ్రీ శివాంజనేయ దేవస్థానంలో ఏర్పాటు చేసిన గణనాధుని మండపంలో బడి పిల్లలతో తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రావినూతల శశిధర్, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కేంద్ర కమిటీ కార్యదర్శులు నయని బుచ్చిరెడ్డి,ఆలె భాస్కర్ లు ముఖ్య అతిథులుగాహాజరయ్యారు.ఈ సందర్భంగా రావినూతల శశిధర్ మాట్లాడుతూభావితరాలకు మన సంస్కృతి సంప్రదాయాలను అందించే విధంగా ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. పిల్లలకు మనసంస్కృతి, సాంప్రదాయాలను, ఉమ్మడి కుటుంబ విలువలను తెలియ జేయడం వల్ల మన కుటుంబ వ్యవస్థ పటిష్టమవు తుందని అన్నారు.తల్లిదండ్రుల పాదపూజ ఒక కార్యక్రమం కాదని, ఇది ఒక మహా యజ్ఞమని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ల ఆనంద్, రేగొండ వెంకులు, గణేష్ ముదిరాజ్, గోపాల్, సోమయ్య నాయుడు, సందీప్ యాదవ్, దేవేందర్, బాలకృష్ణ, భరత్‌కుమార్, బండారి అనిల్, బండారి పవన్, శ్రీకాంత్ వంశి రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# అన్న ప్రసాద వితరణ స్ఫూర్తిదాయకం

## - మారుతీ మిత్ర మండలి సభ్యులకు ఘన సన్మానం

**కుషాయిగూడ, సెప్టెంబర్ 01, (తెలంగాణ దిశ) :**కుషాయిగూడ బస్టాండ్ కూరగాయల మార్కెట్ ప్రాంగణంలో గాంధీ మెమోరియల్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా గణపతి మంటపం వద్ద సోమవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గత రెండు సంవత్సరాలుగా కుషాయిగూడ పోచమ్మ దేవాలయం ప్రాంగణంలో ప్రతి అమావాస్య రోజు మారుతీ మిత్ర మండలి సభ్యులు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ఎంతో మందికి ఆదర్శప్రాయంగా ఉందని గుర్తించి మిత్ర మండలి సభ్యులను మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మారుతీ మిత్ర మండలి ప్రధాన కార్యదర్శి హనుమంతు, కోశాధికారి బాబు గౌడ్, సభ్యులు కాసుల సురేష్ గౌడ్, ఆంజనేయులు యాదవ్, సంకురి శ్రీనివాస్ గౌడ్,



యావపురం విశ్వనాథం, కాసుల శ్రీకాంత్ గౌడ్, ఎస్ పరమేశ్వర్, పంజాల శ్రీనివాస్ గౌడ్, వి.నర్సింగ్ గౌడ్, ఎన్. గోపాల్ రెడ్డి, వికాస్ రెడ్డి, అనిల్ యాదవ్, రాగుల వేణుగోపాల్, సారా వినోద్ కుమార్, గంప కృష్ణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 88 దరఖాస్తుల స్వీకరణ





**మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 01, (తెలంగాణ దిశ) :**మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 88 దరఖాస్తులను స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ మను చౌదరి అదనపు కలెక్టర్లు రాధికాగుప్త, విజయేందర్ రెడ్డి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. దరఖాస్తులను ఆన్ లైన్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని కలెక్టర్ అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ హరిప్రియ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లిలో ప్రభుత్వ భూములు కాపాడాలి

## - బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్



**చర్లపల్లి, సెప్టెంబర్ 01, (తెలంగాణ దిశ) :**చిన్న చర్లపల్లిలో సర్వే నెంబర్ 288లో అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కాప్రా తహసిల్దార్ కు యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర నాయకులు బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్ కోరారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ భూములను కాపాడాలని సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఎన్నో సార్లు ఆదేశాలు జారీ చేసినప్పటికీ కాప్రా తహసిల్దార్ మాత్రం తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడం ఏమిటిని ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వంలో కబ్జాలపై ఉక్కు పాదం మోపాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ కింది స్థాయి అధికారులు వాటిని లెక్కచేయడం లేదన్నారు. ప్రభుత్వ కబ్జాల వెనుక రాజకీయ నాయకుల హస్తం ఉందని ఆయన ఆరోపించారు.



చిన్న చర్లపల్లి గ్రామం సర్వే నెంబర్ 288 ప్రభుత్వ భూమిలో కబ్జాలకు గురవుతున్నాయన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి చిన్న చర్లపల్లిలోని సర్వే నెంబర్ 288 లోని ప్రభుత్వ భూమిని కాపాడి అక్రమార్కులపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్ కోరారు .

# బి.ఫార్మసీ పూర్తి చేసిన విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్లు,టీసీలు ఇవ్వాలి




**హైదరాబాద్, సెప్టెంబర్ 01,(తెలంగాణ దిశ) :**ప్రభుత్వ ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉందని సర్టిఫికెట్లు ఇవ్వకుండా నిరాకరించడం రాజ్యాంగ బద్ధమైన మౌలిక హక్కుల ఉల్లంఘనగా తెలంగాణ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ డాక్టర్ జస్టిస్ షమీం అఖ్తర్ వ్యాఖ్యానించారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులోని చర్లపల్లి నలందా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ యాజమాన్యం వెంటనే 2021%-%2025 విద్యా సంవత్సరంలో బి.ఫార్మసీ పూర్తి చేసిన 16 మంది విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు,ట్రాన్స్ ఫర్ సర్టిఫికెట్లు (టీసీలు) ఇవ్వాలని ఆదేశించింది. సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 21కింద హక్కుల ఉల్లంఘనగా కమిషన్ పేర్కొంది. విద్యను మౌలిక మానవ హక్కుగా పరిగణిస్తూ విద్యార్థులకు తక్షణ ఉపశమనం కల్పించాలని సిఫార్సు చేసింది. అలాగే కాలేజ్ చైర్మన్,డైరెక్టర్, ప్రిన్సిపాల్‌ను ఈ నెల 8న విచారణకు హాజరు కావాలని సమన్లు జారీ చేసింది. ఈ ఆదేశ ప్రతులను నల్గొండ జిల్లా కలెక్టర్, తెలంగాణ ఉన్నత విద్యామండలికి కూడా పంపింది.

# ప్రాజెక్టులు కట్టడమే పాపమా ? నీళ్లు ఇవ్వడమే నేరమా - బిఆర్ఎస్





కాలేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ కుట్రలను నిరసిస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం పార్టీ నాయకులు, జిహెచ్ఎంసి కార్పొరేటర్లతో కలిసి షాపూర్ నగర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. నీళ్లు తెచ్చిన వాళ్ల మీదనే నిందలు వేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆందోళన చేపట్టినట్లు బిఆర్ఎస్ శ్రేణులు తెలిపారు.

(కుత్బుల్లాపూర్, తెలంగాణ దిశ)

# సంపాదకీయం

## సుంకాలపై మౌనమేల?

ఆధిపత్య ధోరణికి అహంకారమూ, అరాచకమూ తోడైతే ఎలా ఉంటుందో– అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరుతెన్నులను పరికిస్తే అర్థమవుతుంది. తాను అనుకుంటున్నట్టుగా ప్రపంచాన్ని నడిపించటానికి సుంకాల బెత్తం ఝుళిపించి, పెత్తనం చెలాయించాలని రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచీ పేట్రేగుతున్నాడు. అధిక సుంకాలు విధిస్తానని గత ఏప్రిల్‌లోనే ఇండియా, చైనా, బ్రెజిల్, మెక్సికో, కెనడా సహా 30 దేశాలను బెదిరించిన ట్రంప్ %®% చైనా తదితర దేశాల నుంచి ఎదురు సుంకాలు గొంతెత్తటంతో– అమలుకు 90 రోజులు గడువంటూ మిన్నకున్నాడు. ఒకపక్క ఇండియా %–% అమెరికా మధ్య చర్చలు జరుగుతుండగానే– మన ఎగుమతులపై 25 శాతం సుంకాలను విధించటం, ఇది ఆగస్టు 1 నుంచే అమల్లోకి వస్తుందంటూ ఏకపక్షంగా ప్రకటించటం అమెరికా ఆధిపత్య ధోరణికి, ట్రంప్ అహంకార వైఖరికి నిదర్శనం. ఏదోవిధంగా మనదేశంపై తీవ్ర ఒత్తిడి తెచ్చి, తమ వాణిజ్య ప్రయోజనాలను సాధించాలన్నది అమెరికా వ్యూహం. దీనికి భారత్ నుంచి సరైన, దీటైన సమాధానం ఇవ్వటం చాలా అవసరం. కానీ, నోరు మెదపటానికి సైతం మన ప్రధాని మోడీ వెనకాడుతుండటం విచారకరం. ఏ దేశమైనా తాను ఉత్పత్తి చేసే సరుకులను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుంది. తనకు అవసరమైన వస్తువులను అనువైన ధరలకు ఇచ్చే దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. ఇది కనీస వ్యాపార సూత్రం. ఎక్కడి నుంచి ఎంతకు కొనాలో, సుంకాలు ఎంతెంత ఉండాలో ఏ దేశమూ ఏకపక్షంగా నిర్ణయించజాలదు. అమెరికా ధోరణి ఈ ప్రాథమిక నియమానికి భిన్నంగా ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే రష్యా అత్యంత చౌకగా ముడి చమురు, సహజ వాయువును సరఫరా చేస్తోంది. భారత్, చైనా తమ అవసరాలకు రష్యా నుంచి కొనుగోలు చేస్తున్నాయి. అమెరికా అనుంగు ఆయిల్ కంపెనీలకు ఇది నష్టదాయకంగా పరిణమించింది. దీంతో, రష్యాతో ఎలాంటి వాణిజ్య లావాదేవీలు జరిపినా ఊరుకునేది లేదని నెలరోజుల క్రితం అమెరికా హూంకరించింది. నాటో కూటమి సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే కూడా తీవ్రమైన పరిభాషతో మన దేశాన్ని హెచ్చరించాడు. రష్యాతో వాణిజ్య వ్యాపారాలను వెంటనే నిలిపేయాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని బెదిరింపులకు తెగించాడు. ఒక సర్వ సత్తాక స్వతంత్ర దేశాన్ని ఇలా బెదిరించటానికి అతడికున్నదన్నేమిటి? ఒకపక్క మోడీ తానే ట్రంప్‌కు ప్రియమైన మిత్రుడైనట్టు పోజులిస్తుంటే– అమెరికా నుంచి ఈ తరహా పరోక్ష, ప్రత్యక్ష అదిలింపులూ, ఒత్తిళ్లలో అర్థమేమిటి? వెన్నెముక ఉన్న ఏ ప్రభుత్వమైనా ఇలాంటి ధోరణులపై తక్షణం స్పందించాలి. అవసరం లేని అంశాలపై రాద్ధాంతాలు చేసిబీ ఆత్మగౌరవానికి, సార్వభౌమత్వానికి భంగం వాటిల్లే విషయాలపై మాట్లాడకుండా మిన్నకుండడం సమంజసం కాదు. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' నినాదం తలకెత్తుకున్న ట్రంప్.. ముంచుకొస్తున్న ఆర్థికమాంద్యం నుంచి తప్పించుకోవటానికి అధిక సుంకాలు విధించటం, యుద్ధాయుధ అమ్మకాలను పెంచటం ఓ గొప్ప పరిష్కారంగా ఎంచుకొని ఆ దిశగా పావులు కదుపుతున్నాడు. దరిమిలా విస్తారమైన అవకాశమున్న మనదేశంలోకి తమ వ్యవసాయ, డైరీ ఉత్పత్తులతో ముంచెత్తాలని అమెరికా తీవ్ర ఒత్తిడి తెస్తోంది. మోడీ ప్రభుత్వం ఆ ఒత్తిళ్లకు తలొగ్గి, ఇప్పటికే లక్షల కోట్ల విలువైన ఆయుధాల కొనుగోలుకు, చమురు దిగుమతికి అంగీకరించింది. మరింత వాణిజ్య చొరబాటుకు ట్రంప్ పరివారం మంత్రాంగం నడుపుతోంది. వ్యవసాయ, పాల ఉత్పత్తులు, ఔషధ రంగాల్లోకి తన కార్పొరేట్ మద గజాలను దించాలని ప్రయత్నిస్తోంది. ఈ పన్నాగంతోనే తీవ్ర ఒత్తిళ్లకు, పెత్తందారీ పోకడలకు దిగుతోంది. అమెరికా అభీష్టానికి అనుకూలంగా తలూపితే మన వ్యవసాయ, పాడి పరిశ్రమ రంగాలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. పెట్రో ధరలు పెచ్చు పెరిగి, నిత్యావసరాలపైనా ఆ భారం పడుతుంది. ఇప్పటికే నిరుద్యోగం, అల్పాదాయాలు, అధిక ధరలతో సతమతమవుతున్న దేశ ప్రజానీకానికి ఇది మరింత దుర్భర స్థితిని కలిగిస్తుంది. కాబట్టి– మోడీ ప్రభుత్వం దేశ సార్వభౌమత్వాన్ని నిలబెట్టేలా అమెరికాకు గట్టి సమాధానం చెప్పాలి. దేశ ప్రగతికి, ప్రజలకు నష్టం కలిగించే వాణిజ్య ఒప్పందాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు. నష్టదాయక ఒప్పందాలూ, కష్టకారక లొంగుబాట్లూ వద్దంటూ ప్రజలూ గొంతెత్తాలి..!

# కాప్రా చెరువులో 6న నిమజ్జనానికి హాజరు కావాలి

## పలువురు ప్రముఖులకు భాగ్యనగర్ ఉత్సవ సమితి ఆహ్వానం







**ఏఎస్‌రావునగర్, సెప్టెంబర్ 01,(తెలంగాణ దిశ):** ఈనెల 6వ తేదీన కాప్రా చెరువులో జరగనున్న గణనాథుల సామూహిక నిమజ్జన కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ భాగ్యనగర్ ఉత్సవ సమితి ఏఎస్ రావునగర్ డివిజన్ కమిటీ కన్వీనర్ నీరుగొండ సతీష్ బాబు ఆధ్వర్యంలో సోమవారం పలువురు ప్రముఖులకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. సందర్భంగా డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు,పజ్జూరి పావని రెడ్డి,భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర నాయకులు పి. శరత్ చంద్ర చౌదరిలకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. అందరి సహకారంతో నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నామని సతీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ రావు నగర్ డివిజన్ ఉత్సవ కమిటీ కోకన్వీనర్ తాడూరి గగన్ కుమార్,పెద్దాపురం కుమారస్వామి, ఏనుగు సీతారాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మహిళా కాంగ్రెస్ గుండ్ల పోచంపల్లి మున్సిపల్ ప్రధాన కార్యదర్శిగా మమత





**మేడ్చల్, సెప్టెంబర్ 01, (తెలంగాణ దిశ):** మహిళా కాంగ్రెస్ గుండ్ల పోచంపల్లి మున్సిపల్ ప్రధాన కార్యదర్శిగా జంగిటి మమత ను నియమిస్తూ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి చేతులమీదుగా మమత ఉత్తర్వులను అందుకున్నారు. ఈసందర్భంగా మమత మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన డిసిసి అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు సునీత, కాంగ్రెస్ పార్టీ గుండ్ల పోచంపల్లి మున్సిపల్ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గరిశేల సురేందర్, మేడ్చల్ నియోజకవర్గ ఏబ్లాక్అధ్యక్షురాలు తాటికాయల కోమలత, గుండ్ల పోచంపల్లి అధ్యక్షురాలు ఆదిలక్ష్మి, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాలు ప్రేమలత, గుండ్ల పోచంపల్లి మున్సిపల్ ఉపాధ్యక్షురాలు టి. శిల్ప, ఎబ్లాక్ కార్యదర్శి సరితలకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ పరిధిలో మహిళా కాంగ్రెస్ పటిష్టతకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన పేద ప్రజలకు అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విఘ్నాలను తొలగించే ఆ విగ్నేశ్వరుడి ఆశీస్సులు అందరికీ ఉండాలి

## - కుషాయిగూడ గాంధీ మెమోరియల్ గణనాధుని దర్శించుకున్న పరమేశ్వర్ రెడ్డి




**కుషాయిగూడ, సెప్టెంబర్ 01, (తెలంగాణ దిశ) :**గణేష్ నవరాత్రుల సందర్భంగా చర్లపల్లి డివిజన్ గాంధీ మెమోరియల్ యూత్ క్లబ్ కుషాయిగూడ బస్ స్టాప్ లో ఏర్పాటు చేసిన గణనాధుని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి సోమవారం దర్శించుకున్నారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే ఆ విగ్నేశ్వరుడి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, నాయకులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సింగిరెడ్డి వికాస్ రెడ్డి, కేశెట్టి ప్రసాద్, రాజేందర్, పెద్ది నాగరాజు, పెద్ది శ్రీనివాస్,నాగ శేషు, నాగరాజు, పూ ర్ణ యాదవ్, మల్లా రెడ్డి, సుజీత్ రెడ్డి, అజీజ్, భూపాల్ రెడ్డి, నీరజ రెడ్డి, మార్కెట్ శ్రీనివాస్ రెడ్డి, సాకేత్ గౌడ్, సంతోష్,శామ్ వినోద్ ముదిరాజ్, బల్వంత్ రెడ్డి, కృష్ణ, వేణు, ఉపేందర్, వెంకట్ రెడ్డి, తిలక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టులో అనుకూల తీర్పు రావాలని ఆలయంలో పూజలు



**మంథని,తెలంగాణ దిశ :** తాడిచర్ల గ్రామంలో బ్లాస్టింగ్ ప్రాంతానికి 500 మీటర్ల దూరంలో డేంజర్ జోన్‌లో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాం తాలకు తరలించాలని హైకోర్టులో ఫీల్ వేయగా భూ నిర్వాసితులకు అనుకూలంగా రెవిన్యూ డిపార్ట్మెంట్ వాళ్లు కౌంటర్ దాఖలు చేయడం జరిగింది, కౌంటర్ దాఖలు చేసిన జెన్కో సంస్థ రెండు నెలలుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. ఈనెల 25న హైకోర్టులో కేసు విచారణ ఉన్నందున, జెన్కో సంస్థ భూనిర్వాసితులకు అనుకూలంగా కౌంటర్ దాఖలు చేయాలని, భూ నిర్వాసితులకు అనుకూలంగా తీర్పు వెలువడాలని ఆశిస్తూ మల్హర్ మండలం తాడిచెర్ల గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో పురోహితులు ప్రహ్లాద్ చే తాడిచర్ల కాపురం గ్రామాల జెన్కో భూనిర్వాసిత హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేసరపు రవి ఆదేశాల మేరకు కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తాజా మాజీ ఉపసర్పంచి ఇందారపు చంద్రయ్య హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రావుల రాజనర్సు, జంజర్ల సారయ్య, ఇందారపు సరీన్,ఇందారపు అనూష, బూడిద రాజసమ్మయ్య, ఇందారపు రామస్వామి, కొరాగిరి శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఆ ముగ్గురు ఎమ్మెల్యేలపై సీరియస్



**విజయవాడ,తెలంగాణ దిశ:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మునుపటి మాదిరిలా లేరు. కఠిన నిర్ణయాలను తీసుకునేందుకు వెనకాడటంలేదు. అది పార్టీ నేతలు కావచ్చు. అధికారులు కావచ్చు. సీనియర్లు, జూనియర్లు అనే తేడా లేకుండా పనిని బట్టి మాత్రమే చంద్రబాబు నాయుడు వారికి ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలు కనిపిస్తు న్నాయి. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను వేగంగా అందిపుచ్చుకుని వెళ్లడంతో పాటుగా ముందుగా వెళ్లడమే కాదు సోషల్ మీడియాలో కూడా ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజల్లోకి వెళ్లగలిగేలా చూడగలగాలి. అలా కాకుండా నామ్ కే వాస్తే చేసిన వారిని ఎంపిక చేసి అవసరమైతే వచ్చే ఎన్నికలకు దూరంగాఉంచడానికి కూడా సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా మొద టిసారి గెలిచిన ఎమ్మెల్యేలు పట్టుదలలు, పంతాలకు పోవడంతో పాటు కనీసం అవగాహన లేకుండా వ్యవహరించడం పార్టీకి తలనొప్పిగా తయారయింది. ఎమ్మెల్యేలు కలెక్టర్లను, జాయింట్ కలెక్టర్లకు కూడా గౌరవం ఇవ్వకుండా సోషల్ మీడియాకు ఎక్కుతుం డటంతో పార్టీ పరువు బజారున పడుతుంది. ఇటువంటి వారిని కంటిన్యూ చేస్తే అసలుకే ఎసరు వస్తుందని చంద్రబాబు నాయుడుకు తెలియంది కాదు. అందుకే ఆయన ఇప్పుడు మౌనంగా ఉన్నప్పటికీ తలెగరేసి, కాలరెగరేసే నేతలను మాత్రం ఖచ్చితంగా వచ్చే ఎ న్నికలకు దూరంగా ఉంచే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వారి వల్ల పార్టీకి జరిగే ప్రయోజనం కంటే నష్టం ఎక్కువని భావించి నప్పుడు అంతకు మించిన కార్యాచరణ మరొకటి ఉండదు. సీనియర్ నేతలయిన దేవినేని ఉమ వంటి వారికి కూడా టిక్కెట్ ఇవ్వకపోయి నా వారు పార్టీ లైన్ ను ధిక్కరించడం లేదు. అలాంటిది కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు మాత్రం పార్టీ లైన్ ను ధిక్కరించడాన్ని మాత్రం చంద్రబాబు సహించలేకపోతున్నారు. మంత్రుల్లో కూడా కొందరు ఇలాగే వ్యవహరిస్తుండటంతో ప్రభుత్వానికే మచ్చ తెచ్చి పెట్టేదిగా ఉంది. రాయలసీమ జిల్లాలు ఇందులో ముందున్నాయి. మిగిలిన ప్రాంతాల్లో ఉన్న ఎమ్మెల్యేలు ఒకింత సీనియర్లకు గౌరవమిస్తూ, పార్టీ నేతలను కలుపుకుపోతున్నా వారు జనంలో కలవలేకపోవడం నష్టాన్ని తెచ్చిపెడుతుండటం ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించి పెట్టుకుంటు న్నారు. వరసగా తప్పులను లెక్క వేస్తూ అవసరమైన సమయంలో నొక్కేందుకుచంద్రబాబు సిద్ధమవుతున్నట్లుసమాచా రం. మరిఎమ్మెల్యేలూ ఒళ్లు దగ్గర పెట్టుకోకుంటే.. సీటు చిరిగిపో వడం ఖాయమట. నివేదికలు : ఓ ముగ్గురు టిడిపి నేతలపై చంద్రబాబు నివేదిక కోరారా? వారిపై చంద్రబాబు సీరియస్ గా ఉన్నారా? చర్యలకు ఉపక్రమించనున్నారా? ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. రాష్ట్రంలో చాలామంది ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉందని సర్వేల్లో స్పష్టం అవుతుంది. అటు చంద్రబాబు సైతం చాలామందిని హెచ్చరించారు. అయినా వారి పనితీరులో మార్పు రావడం లేదు. ఒకవైపు ప్రభుత్వ పెద్దలు కష్టపడుతున్నారని ప్రజల్లో ఒక సానుకూలత ఉంది. క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేలపై మాత్రం అందుకు పరిస్థితి విరుద్ధంగా ఉంది. ఈ తరుణంలో నిన్ననే మూడు ఘటనలు జరిగాయి. చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ మూడు వార్తలు చెవిలో పడ్డాయి. దీంతో తక్షణం నివేదిక ఇవ్వాలని చంద్రబాబు ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. సదరు నేతల తప్పు అని తేలితే మాత్రం చర్యలకు ఉపక్రమించే అవకాశం కనిపిస్తోంది.ప్రస్తుతం మంత్రి లోకేష్ ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. చంద్రబాబు సైతం ఢిల్లీ వెళ్ళనున్నారు. ఈ తరుణంలో ముగ్గురు ఎమ్మెల్యేలపై నివేదిక ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న నసీర్( గడిచిన కొద్ది రోజులుగా వార్తల్లోకి ఎక్కారు. ఓ మహిళతో వివాహేతర సంబంధం సాధించి.. ఆ విషయాన్ని బయట పెట్టిందని ఆగ్రహంతో చంపేస్తానంటూ బెదిరించినట్లు వార్తలు వచ్చాయి. బాధిత మహిళ సైతం నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనను బెదిరిస్తున్న వీడియోలను సైతం ఆమె సోషల్ మీడియాలో పెట్టారు. దీంతో ఒక్కసారిగా అధికార పార్టీ ఎమ్మెల్యే పై పెద్ద ఎత్తున ప్రచారం నడిచింది.మరోవైపు టీడీపీ సీనియర్ నేత, ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పై కూడా ఇదే తరహా ఆరోపణలు వచ్చాయి. తన నియోజకవర్గ పరిధిలోని ఓ కేజీబీవీ ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న మహిళా ఉద్యోగికి ఫోన్ చేసి.. వాట్సాప్ వీడియో కాల్ చేయాలని కోరినట్లు సదరు బాధితురాలు చెబుతోంది. ఆ విషయాన్ని ఆమె ఆదివారం బయటపెట్టింది. తన మాదిరిగానే రవి చేతిలో చాలామంది మహిళలు ఇబ్బందులు పడ్డారని వాపోయింది.మరోవైపు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ వివాదాల్లో చిక్కుకుంటున్నారు. పార్టీ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరితో విభేదాలు ఉన్నాయి. మరోవైపు జూనియర్ ఎన్టీఆర్ చిత్రానికి సంబంధించి ఆయన చేసిన ఆడియో సంభాషణ ఒకటి బయటకు వచ్చింది. ఇప్పటికే జూనియర్ ఎన్టీఆర్ విషయంలో టిడిపి అగ్ర నాయకత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అనుమానాలు ఉన్నాయి. వాటిని తావిచ్చేలా ఎమ్మెల్యే ప్రసాద్ మాటలు ఉన్నాయి. అందుకే ఈ ముగ్గురు నేతల వ్యవహార శైలి పై నివేదిక కోరినట్లు సమాచారం. మరి చంద్రబాబు ఎలాంటి చర్యలకు ఉపక్రమిస్తారో చూడాలి.

## నాణ్యమైన సైజ్ గల ఉచిత చేపపిల్లలను పంపిణీ చేయాలి

**-మత్స్య కార్మికుల సమస్యల పై మంత్రి వాకిడి శ్రీహరి ని కలిసిన జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి**



మంథని,తెలంగాణ దిశ:రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే ఆలస్యం అయినా ఉచిత చేప పిల్లల పంపిణీ కి త్వరితగతిన ఏర్పాట్లు చేసి నాణ్యమైన సైజ్ గల చేపపిల్లలను పంపిణీ చేయాలని, అదే విధంగా మత్స్య కార్మికులకు కొత్తపథకాలను ప్రవేశ పెట్టి అండగా నిలవాలని మత్స్యశాఖ మంత్రి వాకిడి శ్రీహరి ని మంథని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు,జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి కుమార్ కోరారు. హైద రాబాద్ లోని మంత్రి కార్యాలయంలో మత్స్యశాఖ మంత్రి వాకిడి శ్రీహరినిపోతరవేని క్రాంతి మర్యాద పూర్వకంగా కలిశారు. మత్స్యకా రులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రికి విడమరిచి వివరించా రు.దీనికిమంత్రి శ్రీహరి సానుకూ లంగా స్పందిస్తూ ప్రభుత్వం 123 కోట్లరూపాయలు విడుదల చేస్తుందని ఈసంవత్సరం నుండి వీలై నంతత్వరగా నాణ్యమైన చేపపిల్లలను పంపిణీచేస్తామని అన్నారు. మత్స్యకార్మికుల సంక్షేమం కొరకు నూతన పథకాల రూపకల్పన జరుగుతుందని మంత్రి తెలిపారని క్రాంతి పేర్కొన్నారు.

## అమరావతి నిర్మాణంలో మరో దేశం



**విజయవాడ,తెలంగాణ దిశ:**అమరావతి రాజధాని నిర్మాణ విషయంలో ఏపీ ప్రభు త్వం దూకుడు మీద ఉంది. 2028 నాటికి రాజధానికి ఒక రూపం తేవాలని భావిస్తోంది కూటమి ప్రభుత్వం. అందుకు అనుగుణంగా అడుగులు వేస్తోంది. ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ పనుల్లో వేగం పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిర్ణీత గడువులోక ప్రధాన భవన సముదా యాలను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోంది. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులతో పాటు అమరావతి రాజధాని నిర్మాణం లో పాలుపంచుకోవాలని కోరుతూ.. ఆ మధ్య సీఎం చంద్రబాబు, ఇతర మంత్రులు సింగపూర్ పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోఅమరావతి రాజధాని నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యేం దుకు ఓ దేశం ముందుకు వచ్చింది.ఐదు రోజుల పర్యటన నిమిత్తం సీఎం చంద్రబాబు బృందం సింగపూర్ వెళ్లిన సంగతి తెలిసిందే. ఆ దేశమంత్రులతో సైతం సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. మంత్రి టాన్ సి లంగ్ తో చంద్రబాబు స్వయంగా భేటీ అయ్యారు. అమరావతి నిర్మాణంలో భాగం కావాలని కోరారు. దీనికి ఆయన అంగీకరించలేదంటూ వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు అనూహ్యంగా మరో దేశం అమరావతి రాజధాని నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యేందుకు ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. సింగపూర్ కు బదులుగా వియత్నం ఆసక్తి చూపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అమరావతిలో రెండు వేల ఎకరాల్లో స్టార్టప్ ఏరియాను అభివృద్ధి చేసేందుకు వియత్నం ముందుకు వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది.నవ నగరాల్లో అమరావతిని నిర్మించాలన్నది చంద్ర బాబు ప్రణాళిక. అందులో భాగంగా స్టార్టప్ ఏరియాను(ప్రతిష్టాత్మ కంగా తీసుకున్నారు చంద్రబాబు. దానిని అభివృద్ధి చేయడం ద్వారా అమరావతికి ఒక తుది రూపం తీసుకురావాలని భావిస్తున్నారు. గతంలో ఆ బాధ్యతను సింగపూర్ కు అప్పగించారు. అయితే2019లో ప్రభుత్వం మారడం.. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభు త్వం మూడు రాజధానుల వైపు మొగ్గు చూపిన నేపథ్యంలో దానికి బ్రేక్ పడింది. అప్పట్లో సింగపూర్, సిఆర్‌డిఏ మధ్య 1679 ఎకరాల స్టార్టప్ ఏరియా అభివృద్ధికి ఒప్పందం కుదిరింది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సింగపూర్ ప్రతినిధులను దారుణంగా అవమానిం చింది. రకరకాలుగా అమరావతిపై విషం చిమ్మింది. ఇప్పుడు కూడా చంద్రబాబుబృందం సింగపూర్ పర్యటన నేపథ్యంలో విపరీతమైన మెయిల్స్‌పెట్టినట్లు వార్తలు వచ్చాయి.ఇటువంటి తరుణంలో వియ త్నంప్రభుత్వం రాజధాని నిర్మాణంలో పాలు పంచుకునేందుకు ముం దుకు వచ్చినట్లు తెలుస్తోంది. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది.

## కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా
## "గ్రీన్ ఇండియా- క్లీన్ ఇండియా" కార్యక్రమం



**గోదావరిఖని,తెలంగాణ దిశ:** గోదావరిఖనిలో కృష్ణవేణి విద్యాసంస్థల లో ఘనంగాగో గ్రీన్ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథు లుగా మనాలి ఠాకూర్ కార్యక్రమంలో పాల్గొని వారి చేతుల మీదుగా మొక్కలను అందించడం జరిగినది. మరియు గోగ్రీన్ సందర్భంగా అమూల్యమైన సందేశాన్ని కూడా ఇవ్వడం జరిగినది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టి, పర్యావరణం పట్ల అవగాహన పెంచేందుకు, పచ్చదనం ప్రాముఖ్యతను తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టిన కృష్ణవేణి పాఠశాల యజమాన్యాన్ని కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగాగ్రీన్ ఇండియా – క్లీన్ ఇండియా", "ఏక్ పేడ్ ఏక్ జీవన్" లి"పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు" వంటి నినాదాలతో శ్రీ మంజుల శ్రీనివాస్ రెడ్డి ర్యాలీ ప్రారంభించి పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజలకు చేరువ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో పరిసర ప్రాంతాల్లో విద్యార్థుల చేత మొక్కలు నాటించే కార్యక్రమం నిర్వహించారు. "ప్రకృతిని కాపాడటం మనందరి బాధ్యత. చిన్నప్పటి నుంచేపిల్లలలో పర్యావరణ పరిరక్షణపై చైతన్యం కలిగితే భవిష్యత్తులోమనదేశం పచ్చగా, పరిశుభ్రంగా మారుతుంది.ఒక చెట్టు నాటడంఅంటే ఒక ప్రాణాన్ని రక్షించడమే. పిల్లల ఉత్సాహం చూసి ఆనందంగా ఉంది" అని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని గ్రీన్ ఇండియా లక్ష్యాన్ని చేరుకోవడంలో తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

## ఉపరాష్ట్రపతి ఫైట్..!

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**భారత రాజకీయ వేదికపై ఉపరాష్ట్రపతి ఎన్నికలు ఒక ఆసక్తికరమైన పోటీగా మారాయి. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఈ పదవికి సెప్టెంబర్ 9, 2025న జరగనున్న ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థిగా తమిళనాడుకు చెందిన పీసీ. రాధాకృష్ణన్, ఇండియా కూటమి అభ్యర్థిగా తెలంగాణకు చెందిన సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి బీ. సుదర్శన్‌రెడ్డి బరిలో నిలిచారు. ఈ ఎన్నికలు కేవలం రాజకీయ పోటీగానే కాక, తెలుగు-తమిళ ప్రాంతీయ గుర్తింపుల సమ్మేళనంగా మారాయి. ఆసక్తికరంగా, తెలుగు రాష్ట్రాల ఎంపీలు తమిళ అభ్యర్థికి, తమిళనాడు ఎంపీలు తెలుగు అభ్యర్థికి మద్దతు ఇవ్వనున్న నేపథ్యంలో ఈఎన్నికలు దేశ రాజకీయ వర్గాల్లో చర్చనీ యాంశంగా మారాయిఉపరాష్ట్రపతి ఎన్నికల్లోఓటింగ్ హక్కు ఉన్నదిపార్లమెంటు ఉభయ సభల సభ్యులు. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ, ఇండియా కూటమి మధ్య ఓట్ల లెక్కలు కీలక పాత్ర పోషిస్తాయి. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎన్డీఏకు గణనీయ మైన బలం ఉంది. తెలంగాణలో బీజేపీకి 10ఎంపీలు, కాంగ్రెస్‌కు 8ఎంపీలు ఉండగాఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ,జనసేన, బీజేపీ కూటమికి 21ఎంపీలు ఉన్నారు. దీని ప్రకారం, తెలుగు రాష్ట్రాల నుంచి ఎన్డీఏఅభ్యర్థి పీసీ రాధాకృష్ణన్‌కు 31 ఓట్లు దాదాపు ఖాయం. అ దనంగా, వైఎస్సార్‌సీపీ (11ఎంపీలు) ఎన్డీఏకు మద్దతు ఇవ్వనుం దని సమాచారం, దీంతో ఎన్డీఏకు తెలుగు రాష్ట్రాల నుంచి 42 ఓట్లు రావొచ్చు. బీఆర్ఎస్ (3 ఎంపీలు) ఇంకా తమ మద్దతును ప్రకటించలేదు, కానీ వారి నిర్ణయం కూడా ఎన్డీఏకు అనుకూలంగా మారే అవకాశం ఉంది. మరోవైపు, తమిళనాడులో డీఎంకే,కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమికి బలమైన పట్టు ఉంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో డీఎంకే నేతృత్వం లోని ఇండియా కూటమి తమిళనాడులోని 39 స్థానాలను సాధించి ంది. దీంతో, తమిళనాడు ఎంపీలు ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వనున్నారు. ఈ ప్రాంతీయ ఓట్ల మార్పిడితెలుగు రాష్ట్రాల ఎంపీలు తమిళ అభ్యర్థికి, తమిళనాడు ఎంపీలు తెలుగు అభ్యర్థికి మద్దతు ఈఎన్నికలకు ప్రత్యేక ఆకర్షణను జోడించి ంది. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఇద్దరు అభ్యర్థులూ తమ రంగాల్లో ఉద్దండులు. ఎన్డీఏ అభ్యర్థి పీసీ రాధాకృష్ణన్ తమిళనాడు రాజకీయా ల్లో బీజేపీకి ప్రముఖ ముఖం. ఆర్ఎస్ఎస్ నేపథ్యం కలిగిన రాధాకృష్ణన్, కోయంబత్తూర్ నుంచి రెండుసార్లు ఎంపీగా గెలిచారు. బీజేపీ బలహీనంగా ఉన్న తమిళనాడులో పార్టీ స్థానాన్ని బలోపేతం చేయడానికి 19వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసిన ఘనత ఆయన సొంతం. 1998లో కోయంబత్తూర్‌లో జరిగిన బాంబు దాడిలో80 మందికి పైగా మరణించగా, రాధాకృష్ణన్,అప్పటి బీజేపీ నేత అద్వానీ తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్న ఆయన, రాజకీయ అనుభవం, సామాజిక సేవలో తనదైన ముద్ర వేశారు.ఇండియా కూటమి అభ్యర్థి బిసుదర్శన్ రెడ్డి తెలంగాణకు చెందిన ప్రముఖ న్యాయమూర్తి. సుప్రీం కోర్టు జడ్జిగా, గోవా లోకాయుక్తగా పనిచేసిన ఆయన, ముక్కుసూటి తీర్పులతో పేరు పొందారు. గోవా మొదటి లోకాయుక్తగా నియమి తులైన సుదర్శన్, మొదటి విచారణలోనే అప్పటి ముఖ్యమంత్రి మనోహర్ పారీకర్‌ను ప్రశ్నించి సంచలనం సృష్టించారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేని నిష్పాక్షిక వ్యక్తిగా గుర్తింపు పొందిన ఆయన, తెలంగాణలో బీసీ కులగణన కమిటీకి నేతృత్వం వహిస్తు న్నారు. ఆయన న్యాయమూర్తి నేపథ్యం, నిష్పాక్షికత ఈ ఎన్నికల్లో ఇండియా కూటమికి కొంత బలాన్ని ఇస్తోంది. ఈ ఎన్నికల్లో తెలుగు రాష్ట్రాల ఎంపీలు తమిళ అభ్యర్థికి, తమిళనా డు ఎంపీలు తెలుగు అభ్యర్థికి మద్దతు ఇవ్వడం రాజకీయ వ్యూహాల కు సంబంధించిన లెక్కలే కాక, ప్రాంతీయ రాజకీయ డైనమిక్స్‌ను కూడా ప్రతిబింబిస్తుంది. తెలుగు రాష్ట్రాల్లో ఎన్డీఏ బలం ఎక్కువగా ఉండటం, వైఎస్సార్‌సీపీ మద్దతు అవకాశంఉండటంతో పీసీ.రాధా కృష్ణన్‌కుఈ ప్రాంతం నుంచి గణనీయమైన ఓట్లు రానున్నాయి. ఇక తమిళనాడులో డీఎంకే నేతృత్వంలోని ఇండియాకూటమి ఆధిపత్యం ఇండియా కూటమి మధ్య ఓట్ల లెక్కలు ఈ ఎన్నికల ఫలితాన్నినిర్ణయిస్తాయి. ఎన్డీఏకు లోక్‌సభ, రాజ్యసభలో సంఖ్యాబలం ఎక్కువగా ఉండటం వల్ల పీసీ రాధాకృష్ణన్‌కు అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే, ఇండియా కూటమి సుదర్శన్‌రెడ్డివంటి నిష్పాక్షిక, గౌరవనీయ వ్యక్తిని ఎంచుకోవడం ద్వారా కొంత మంది ఎన్డీఏ సభ్యులను ఆకర్షించే అవకాశం ఉంది.

## ప్రాథమిక, అంగన్వాడీ చిన్నారులకు ఆటల పోటీలు

**కరీంనగర్,తెలంగాణ దిశ:** జాతీయ క్రీడా దినోత్సవ వారోత్సవాల ప్రారంభోత్స వం సందర్భంగా సప్తగిరి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక, అంగన్వాడి చిన్నారులకు ఆటలు పోటీలు నిర్వహించా రు.అంగన్వాడి చిన్నారులు, ప్రాథమిక పాఠశాల విద్యార్థుల రన్నిం గ్ పోటీని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జెండా ఊపి ప్రారంభిం చారు.రన్నింగ్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానం సాధిం చిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ మెడల్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి శ్రీనివాస్ గౌడ్, ఒలంపిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, సిడిపిఓ సబిత, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# యూరియా కొరత లేదు.. రైతులు అధైర్య పడవద్దు..



## - పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట

**పెద్దపల్లి,తెలంగాణ దిశ:** సుల్తానాబాద్ మండల కేంద్రం లోని సింగిల్ విండో కా ర్యాలయంలో మ్మెల్యే చింతకుంట విజయరమణా రావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం పంటలకు సరిపడా యూరియాను జిల్లాలో పకడ్బందీగా సరఫరా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ సాగు జరుగుతున్న పంటను అంచనా వేసి సింగిల్ విండో ఫర్టిలైజర్ల ద్వారా రైతులకు యూరియాను అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడ ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్ డిఏలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రానికి యూరియాను అందించడంలో వైఫల్యం చెందారని ఎద్దేవా చేశారు. జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల 76, వేల పై చిలుకు పంటలు సాగుబడి అవుతోందని 28 లక్షల ఒక వంద 95 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని అన్నారు. పెద్దపల్లి, రామగుండం, మంథని, ధర్మారం అన్ని మండలాలలో రెండు లక్షల 50 వేల ఎకరాలు సాగు జరుగుతుందని మరో 15 వేల ఎకరాలు రైతులు వరి నాట్లు వేస్తున్నారని పేర్కొన్నారు.

ఎస్సారెస్పీ ద్వారా చెరువులు కుంటలు సమృద్ధిగా ఉండడంతో సాగు బడికి రైతులు ముందుకు వచ్చారని వ్యవసాయ అధికారులు అంచనా వేశారని పేర్కొన్నారు. నెలవారీగా యూరియాను అందిస్తున్నామని జిల్లా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో 21 వేల 581 మెట్రిక్ టన్నుల యూరియా మార్కెట్లో ఉందని పేర్కొన్నారు. కొత్తగా వేసే సాగుబడికి 65 టన్నుల యూరియా అవసరము పడుతుందని తెలిపారు. రైతులు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎవరికి ఇబ్బందులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు. పెద్దపల్లి నుండి ఇతర ప్రాంతాలకు యూరియా తరలిపోకుండా నాలుగు చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటివరకు65 నుండి70 శాతం యూరియా ను రైతులు వినియోగించుకున్నారని తెలిపారు. రామగుండంలో ఉన్న ఎరువుల ఫ్యాక్టరీ 78 రోజులుగా మూతపడి ఉందని దానిని సరిచేసి తెరిపించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి లేదాఅని అన్నారు. తెలంగాణ కు నష్టం జరుగుతోందని ఎంపీలు పార్లమెంటులో ప్రశ్నించిన స్పందించడం లేదని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీలు, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో కలిసి కేంద్ర మంత్రి జేపీ నడ్డా ను కలిసి యూరియా అందించాలని అడిగిన కేంద్రం స్పందించకపో వడం హాస్యాస్పదమన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్‌లు ఏమి మాట్లాడుతున్నారో అర్థం అయ్యే పరిస్థితి లేదని పేర్కొన్నారు. తెలంగాణకు యూరియా కావాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీల నిరసనకు ప్రియాంక గాంధీ మద్దతు పలికి తెలంగాణకు యూరియాను అందించాలని కోరారని పేర్కొన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడే మాటల్లో స్పష్టత లేదని యూరియా ఇచ్చిన వారికి మద్ద ఇస్తామని తెలపడం సిగ్గుచేటని యూరియా కృత్రిమ కొడతాను సృష్టించేది బి ఆర్ ఎస్ నాయకులు అని పేర్కొన్నారు.

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కేటీఆర్ చెంప చెల్లుమనిపించే విధంగా సమాధానం ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్‌రావు, సింగిల్ విండోచైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,రాజేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డి దామోదర్ రావు, సాయిరి మహేందర్,గాజుల రాజమల్లు, చిలుక సతీష్, అబ్బయ్య గౌడ్,ఉస్తేం గణేష్,అమీర్ శెట్టి రాజలింగం, పన్నాల రాములు, అ మీరి శెట్టితిరుపతి, ముత్యాల రవీందర్, పళ్ళసురేష్, కల్లెపెల్లి జా నీ, గాదాసురవి, బండారి రమేష్, అమీనోద్దీన్, ఆరేపల్లి కిరణ్, సముద్రాల విష్ణు, మేడి శ్రీనివాస్ గౌడ్, మమ్మద్ రఫీక్, లతోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి




## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్,తెలంగాణ దిశ :**మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలుతీసుకోవాలని,యువత,విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి,శిశుసంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో మాదక ద్రవ్యాల నియంత్ర ణకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. జిల్లాలోని 221 పాఠశాలల్లో, 70 వసతి గృహాలు, ఇనిస్టిట్యూషన్లో మత్తుపదార్థాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి 26వేల 700 మంది విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలిపారు. మిగిలిన పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలను సందర్శించి వి ద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. షీ టీమ్ లను కూడా అవగాహనలో భాగస్వామ్యం చేయాలన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ పోలీసు శాఖ తరపున గత 7 నెలల్లో 75 కార్యక్రమాలు నిర్వహించి 6550 మంది విద్యార్థులకు మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన కల్పించామని తెలిపారు. డాగ్ స్క్వాడ్ ద్వారా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. అకస్మాత్తుగా తనిఖీలు చేశామని, 31.360 కేజీల గంజా యిని సీజ్ చేశామని తెలిపారు. 16 కేసులు నమోదు చేసి 39 మందిని అరెస్టు చేశామని వెల్లడించారు. 390 డ్రగ్ డిడక్షన్ కిట్లను తెప్పించామని తెలిపారు. మాదక ద్రవ్యాలు వినియోగిస్తే కఠిన చర్యలుఉంటాయని హెచ్చరించారు. ఈసమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీవా కడే,ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ పుల్లయ్య, ఆర్డీవోలుమహేశ్వ ర్‌రమేష్ బాబు,జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకరమణ, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, విద్యాశాఖ కోఆర్డినేటర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై రాజకీయ కుతంత్రం

## – ఏ.సంజీవ్ ముదిరాజ్ జనరల్ సెక్రటరీ,టీపీసీసీ

**మహబూబాబాద్,తెలంగాణ దిశ :**తెలంగాణలో కొనసాగుతున్న యూరియాకొరత రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి సంకేతం కాదు. అసలు విషయం ఏమిటంటే ఇది కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుండటంతో, దానిని బదనాం చేయడానికి కావాలనే సృష్టించిన రాజకీయ కుట్ర. ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచే తెలంగాణ ప్రభుత్వం సుమారు ఏడు లక్షల టన్నుల యూరియా బఫర్ స్టాక్‌ను సిద్ధంగా ఉంచి రైతుల అవసరాలను ముందుగానే తీర్చడానికి సన్నద్ధమైంది. కేంద్రం సరఫరా చేసే యూరియా రాష్ట్ర డిపాజిట్ సెంటర్లకు చేరి, మార్క్‌ఫెడ్ గోదాముల్లో నిల్వ చేసి, అక్కడి నుంచి పాక్స్, రైతు సేవా కేంద్రాలు మరియు ప్రైవేట్ డీలర్లకు 60:40 నిష్పత్తిలో పంపిణీ చేసే పారదర్శక వ్యవస్థను అమలు చేసింది. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతాయుతంగా ముందుగానే చర్యలు తీసుకున్నదని స్పష్టంగా చూపిస్తున్నాయి. అయితే తెలంగా ణకు కేటాయించిన కోటాను సరిపడా విడుదల చేయకుండా, కేంద్రం కావాలనే కృత్రిమ కొరతను సృష్టిస్తోంది. ఈ వెనుక ఉన్న ఉద్దేశ్యం స్పష్టమే ం బీజేపీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం రైతులను లక్ష్యంగా చేసుకుని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలహీన పర్చాలని చూస్తోంది. ఎక్కువ కేటాయింపులు చేసినప్పటికీ, తక్కువ పరిమాణమే సరఫరా చేసి, సరఫరా గొలుసును అడ్డు కోవడం, రైతులలో అవసరంలేని భయాందోళనలు కలిగించడం జరిగింది. సహకార సమాఖ్య పద్ధతిని అనుసరించా ల్సిన చోట, కేంద్రంయూరియాను రాజకీయ ఆయుధంగా వాడుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తెలంగాణ ఎంపీలు ఈ అంశంపై ఢిల్లీలో పలుమార్లు ప్రాతినిధ్యం వహించారు. అంతే కాకుండా ఏఐసీసీ సీనియర్ నాయకురాలు ప్రియాంకా గాంధీ కూడా తెలంగా ణ రైతుల తరపున గొంతు వినిపించారు. ఇది కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయిలోనూ, జాతీయ స్థాయి లోనూ రైతుల తరపున పోరాటం చేస్తున్నదని నిరూపిస్తుంది. ఈ సంక్షోభం మధ్యలో టీఆర్ఎస్ (బీఆర్ఎస్) పార్టీ యొక్క రాజకీయ స్వార్థం రైతులకు మరింత అవమానాన్ని తెచ్చింది. సెప్టెంబర్ 9 లోపు రెండు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేస్తేనే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇస్తామని బహిరంగంగా ప్రకటించడం రైతుల భవిష్యత్తును ఢిల్లీ రాజకీయాల్లో బేరసారాల సాధనంగా మార్చే నీచ రాజకీయమే. కాంగ్రెస్ ప్రభుత్వం సమస్య పరిష్కారానికి నిజాయితీగా కృషి చేస్తుంటే, బీఆర్ఎస్ మాత్రం రైతుల ఇబ్బందులను తమ రాజకీయ బతుకుదెరువు కోసం వాడుకుంటోంది. కాంగ్రెస్ పార్టీ యొక్క వైఖరి స్పష్టమైనది. తెలంగాణ రైతులు బయపడాల్సిన అవసరం లేదు. ఈ కొరత కృత్రిమంగా సృష్టించబడింది. వాస్తవానికి ప్రతిఎకరానికి రెండు సంచుల యూరియానే సరిపోతుంది. అంతకంటే ఎక్కువ వాడటం రైతులపై ఆర్థిక భారమే కాకుండా నేల ఆరోగ్యానికీ హానికరం. కాబట్టి సరఫరా కొనసాగించడమే కాకుండా, రైతులకు సరైన వినియోగం పై గ్రామస్థాయి కమిటీలు, పాక్స్, రైతు సేవా కేంద్రాల ద్వారా సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాము ఈ విధంగా అవగాహన పెంచడం ద్వారా, కేంద్రం సృష్టిస్తున్న కొరతనీ, భయాన్నీ కలిసి తిప్పికొడతాం. ఈ సంక్షోభం రాష్ట్ర ప్రభుత్వ సామర్థ్యలేమి కాదు, ఇది కేంద్రం చూపిస్తున్న అసహకత, టీఆర్ఎస్ ప్రదర్శిస్తున్న స్వార్థం. బీజేపీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బంధనం చేయడానికి కొరత సృష్టిస్తోంది, బీఆర్ఎస్ మాత్రం దానికి తోడు రాజకీయ లాభం కోసం రైతుల కష్టాలను వాడుకుంటోంది. కానీ తెలంగాణ రైతులు నిజాన్ని తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలిచింది, పోరాడింది, రక్షించింది. కేంద్రం కుట్రాబీఆర్ఎస్ ద్వంద్వ రాజకీయమా ఏదీ విజయవంతం కావు. తెలంగాణ రైతులకు న్యాయం జరగడం ఖాయం.


# జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

## - జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్.రమేష్ బాబు



**జయశంకర్,తెలంగాణ దిశ :** జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలానుసారం జిల్లాన్యాయ సేవాధికార సంస్థ జయశంకర్‌భూపాలపల్లి ఆధ్వర్యంలో సెప్టెంబర్ జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించ డం జరుగుతుందని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ మరియు జిల్లా ప్రధానన్యాయమూర్తి సి. హెచ్. రమేష్ బాబు తెలిపారు. జిల్లాల్లోని పోలీసు అధికారులతో సమావేశంనిర్వహించారు. ఈస ందర్భంగా గౌరవనీయులు జడ్జి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాల త్‌లోరాజీపడదగు క్రిమినల్, సివిల్, వివాహ/కుటుంబ తగాదా కే సులు,మోటార్ వెహికల్ ఆక్సిడెంట్ కేసులు,చెక్ బౌన్స్ కేసులను మ రియు రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.కోర్టులలో పెండింగ్‌లో ఉన్నతమ తమ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకొని లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని కోరారు. కోర్టులలో లేని కేసులను ప్రీ-లిటిగేషన్ ద్వారా న్యాయసేవాధికార సంస్థలో పరిష్కరించుకోవాలని తెలిపారు. కావునఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని,ఎక్కువ కేసులు పరిష్క రించుటకు పోలీసులు, ఎక్సైజ్ అధికారులు కృషి చేయాలనీ వారు సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా న్యాయసేవ అధికార నియర్ సివిల్ జడ్జి ఏ.నాగరాజ్,ప్రిన్సిపాల్ జూ నియర్ సివిల్ జడ్జిఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్,ఏ.ఎస్.పి.ఏ. నరేష్ కు మార్,కాటారం డి.ఎస్.పి.సూర్యనారాయణ,సి.ఐ లు,ఎస్సైలు, కోర్టు కాన్స్టేబుళ్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గుండారంలో శ్రీ సత్యసాయి గ్రామోత్సవం



**కమాన్ పూర్,తెలంగాణ దిశ :** కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో ఉత్సవం,భగవాన్ శ్రీసత్యసాయిబాబా వారి శతవర్ష వేడుకలో భాగం. శ్రీసత్య సాయి పల్లకి సేవ, గాయత్రి కర్పూర హెూమం, కుంకుమ పూజ,వేదపారాయణం,అష్టోత్తరం తదితర ఆధ్యాత్మిక కార్యక్ర మా లు నిర్వహించడం జరుగుతుందని సత్యసాయి సేవ కన్వీనర్ నూక రమేష్ తెలియజేశారు. ఇందులో గ్రామ సేవకులకు చిరు సత్కారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నూతన భక్తులకు స్వామివారి చిత్రపటం అందజేత కార్యక్రమం ఉంటుందని పేర్కొ న్నారు. శ్రీసత్యసాయిబాబా వారి శతజయంతి సందర్భంగారాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నగ్రామోత్సవంలో భాగ ంగా ఈనెల 24 ఆదివారం రోజున సాయంత్రం నుండి గుండారం గ్రామంలో శ్రీ సత్యసాయి గ్రామోత్సవం వేడుకను నిర్వహిస్తున్నట్లు 8వ కాలనీ శ్రీ సత్యసాయి సమితి కన్వీనర్ నూక రమేష్ తెలిపారు. ఈ వేడుకలో మొదట గరిగంటి రాజయ్య ఇంటి నుండి ఆంజనేయ గుడి వరకు స్వామివారి పల్లకీ సేవ వేడుక. అనంతరం ఆంజనేయ స్వామిగు డిలో భక్తులచే శ్రీ సత్యసాయి గాయత్రి కర్పూర హెూమం, స్త్రీమూ ర్థులచే కుంకుమ పూజ, బాలవికాస్ వారిచే వేద పారాయణం, శ్రీ సత్యసాయి అష్టోత్తరం, తధితర ఆధాత్మిక కార్యక్రమములు నిర్వహణ,అనంతరం గ్రామ సేవకులైన పారిశుధ్య, ఆశా కార్మికులకు, వైద్య సేవకులకు చిరు సత్కారం. భీమరథ శాంతి, కన్వీనర్ సందేశం,మంగళ హారతి,మహా ప్రసాదం పంపిణి. నూతన భక్తులకు స్వామివారి చిత్రపటం అందజేసే ఇంటింటా సాయి-ప్రతిఇంటా సాయి మొదలగు కార్యక్రమములు జరుగునని అందరు హాజరై స్వామివారి ఆశీస్సులు అందుకోవాలని కోరారు.

# జన రద్దీ ప్రాంతాల్లో షీ టీం నిఘా


**కమాన్ పూర్,తెలంగాణ దిశ :** జన రద్దీ ప్రాంతాల్లో షీ టీం నిఘా ఉంటుందని స్నేహలత అన్నారు.రామగుండం సి.పిఆదేశాల మేరకు, రామగిరి, సెంటినరీ కాలనీ, కల్వచర్ల లోని ప్రగతిహై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్,గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఎవరైనా చెడు గా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని, మరియు వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే అలాగే మహి ళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్ మరియు ,హెడ్ మాస్టర్ కేశవరెడ్డి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మరో రంగాన్ని టార్గెట్ చేసిన ట్రంప్

వాషింగ్టన్: ఉక్కు, అల్యూమినియం, ఆటోమొబైల్స్ వంటి రంగాల తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు ఫర్నిచర్ పరిశ్రమపై దృష్టి సారించారు. విదేశాల నుంచి దిగుమతి అవుతున్న ఫర్నిచర్‌పై కొత్తగా భారీ సుంకాలు విధించేందుకు సిద్ధమవుతున్నట్లు ఆయన సూచనప్రాయంగా వెల్లడించారు. ఈ విషయంపై తమ ప్రభుత్వం ఒక కీలక విచారణను ప్రారంభించబోతోందని శుక్రవారం ప్రకటించారు. ఈ మేరకు తన 'ట్రూత్ సోషల్' ప్లాట్‌ఫామ్‌లో ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. "అమెరికాలోకి దిగుమతి అవుతున్న ఫర్నిచర్‌పై మేం ఒక పెద్ద టారిఫ్ విచారణ జరుపుతున్నాం. రాబోయే 50 రోజుల్లోగా ఈ విచారణ ప్రక్రియ పూర్తవుతుంది" అని ఆయన పేర్కొన్నారు. ఫర్నిచర్‌పై ఎంత శాతం సుంకం విధించాలనేది ఇంకా నిర్ణయించలేదని, అయితే ఈ చర్య ద్వారా నార్త్ కరోలినా, సౌత్ కరోలినా, మిచిగాన్ వంటి రాష్ట్రాల్లో ఫర్నిచర్ పరిశ్రమను తిరిగి నిలబెట్టడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, అమెరికాలో ఫర్నిచర్ తయారీ రంగంలో జులై నాటికి 3,40,000 మంది పనిచేస్తున్నారు. ఈ సంఖ్య 2000 సంవత్సరంతో పోలిస్తే దాదాపు సగం మాత్రమే. ప్రస్తుతం అమెరికాకు ఫర్నిచర్ సరఫరా చేస్తున్న దేశాల్లో చైనా, వియత్నాం అగ్రస్థానంలో ఉన్నాయి. 2024లో అమెరికా ఏకంగా 25.5 బిలియన్ డాలర్ల విలువైన ఫర్నిచర్‌ను దిగుమతి చేసుకున్నట్లు ట్రేడ్ నివేదికలు చెబుతున్నాయి. జనవరిలో ఉత్పత్తులపై కొత్త సుంకాలను విధిస్తూ వస్తున్నారు. ఇప్పటికే ఫార్మాస్యూటికల్స్, చిప్స్, కీలకమైన ఖనిజాలు వంటి అనేక ఉత్పత్తుల దిగుమతులపై జాతీయ భద్రత దృష్ట్యా విచారణలు కొనసాగుతున్నాయి. దేశాలవారీగా విధించే సుంకాలకు కొన్నిసార్లు చట్టపరమైన సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ, ఇలా ఒక రంగంపై విచారణ జరిపి విధించే టారిఫ్‌లకు పటిష్ఠమైన చట్టపరమైన ఆధారం ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. ఈ కొత్త సుంకాలు అమల్లోకి వస్తే, దిగుమతిదారులపై భారం పెరిగి, అమెరికాలో ఫర్నిచర్ ధరలు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# అమెరికాలో బస్సు బోల్తా.. ఐదుగురు దుర్మరణం



న్యూయార్క్: అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నయాగరా జలపాతం అందాలను చూసి, న్యూయార్క్‌కు తిరిగి వె ళ్తున్న టూరిస్టు బస్సు పెంబ్రోక్ సమీపంలో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో ఐదుగురు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. బస్సుపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో అదుపుతప్పి బోల్తా పడిపడిందని అధికారులు వెల్లడించారు. గాయపడిన వారిలో 1 నుంచి 74ఏండ్ల మధ్య వయస్కులు ఉన్నారని, వారందరిని ఎయిర్ అంబులెన్స్‌లో దవాఖానకు తరలించామని చెప్పారు.

మృతుల్లో చిన్నారులుఎవరూ లేదని తెలిపారు. ప్రమాద సమయంలో బస్సు లో54 మంది ఉన్నారని, మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో ఈఘటన జరిగిందని ఆంద్రే రే అనే పోలీసు అధికారి వెల్లడించారు. పర్యాటకు ల్లో అత్యధికులు భారత్, చైనా, ఫిలిప్పీన్స్ కు చెందిన వారు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ఈ ఘటనతో న్యూయార్క్ హైవేపై వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఇదొక విషాద ఘటన అని న్యూయార్క్ గవర్నర్ క్యాథీ హెూచల్ పేర్కొన్నారు. తమయంత్రాంగం సహాయక చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రమాదానికి సంబంధించి ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## అంగన్వాడి పిల్లలకు ఆటల పోటీలు



**రామడుగు,తెలంగాణ దిశ :**రామడుగు మండలం గోపాలరావుపేట అంగన్వాడి పిల్లలకు నేషనల్ స్పోర్ట్స్ డే2025 సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ అంబటి వేణు కుమార్ ఆధ్వర్యంలోఆటలపోటీలు నిర్వహించారు. అందులో భాగంగా పిల్లలకు రన్ని ంగ్ రైస్ స్టోన్ రైస్ ఫ్రాగ్ రైస్ మొదలగు క్రీడలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ క్రీడల వల్ల పిల్లలకు నైపుణ్యత స్నేహ భావన గౌరవభావన పెంపొందుతుందని మండల విద్యాధికారి అంబాటి వేణు కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని గెలుపొ ందిన విద్యార్థులు రేణికుంట రియాన్స్ కొత్తూరు షైనీ చిన్నారి లాస్య ఎండి అంజల చీర్ల వినిమయి దేవాన్ష కళ్యాణ్ పురాణం చిన్ని మొదలగు వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో జలపతి సార్ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీమతి వనిత కుమారి పిడి విఆర్ పాల్ రెడ్డి అంగన్వాడి టీచర్లు టీ విజయ టి పద్మజ ఎండి ఉసాయన డి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ కు సన్మానం

**కమాన్ పూర్,తెలంగాణ దిశ :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి విచ్చేసిన ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య ని మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి ఆధ్వర్యంలోసన్మానించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన ఓదెల మల్లికార్జున స్వామి ఆలయానన్నీ మరింత అభివృద్ధి చేసి, భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసి జిల్లాలోనే మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొంక రాజు, సదా రెడ్డి, కనకయ్య, చంద్రమౌళి,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏకపక్ష నిర్ణయం

వ్యవసాయ భూములను వ్యవసాయేతర ప్రయోజనాలకు మార్పు చేసే నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ అసెస్మెంట్ యాక్ట్ (2006) రద్దుకు రాష్ట్ర మంత్రి మండలి ఏకపక్షంగా నిర్ణయించడం అభ్యంతరకరం. బుధవారం ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఓకే చేసింది కనుక ఈ ఊపులో తక్షణం నాలా చట్టం రద్దునకు ఆర్డినెన్స్ రావొచ్చు. లేదంటే త్వరలో అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో నేరుగా బిల్లు ప్రవేశపెట్టనూవచ్చు. నాలా చట్టం రద్దుపై అధికారుల స్థాయిలో భేటీలు తప్ప విస్తృతంగా చర్చించి అభిప్రాయాలు సేకరించలేదు. దీన్నిబట్టే నాలా చట్టం రద్దు ప్రక్రియను రహస్యంగా ఉంచాలన్నది టిడిపి కూటమి ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తోంది. భూములతో, సేద్యంతో ప్రత్యక్ష సంబంధం ఉన్న రైతులు, వ్యవసాయ కార్మికులకు మాట మాత్రం చెప్పకపోవడం పారదర్శకతకు పాతరేయడమే. ఇంత హడావుడి, గోప్యత ఎందుకో సులభంగానే గ్రహించవచ్చు. నాలా చట్టం రద్దు కార్పొరేట్లకు భూపందేరం కోసమే. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగమేనని ప్రభుత్వం స్పష్టం చేసింది.

సాగు భూములను రియల్ ఎస్టేట్, పరిశ్రమలు, ఇతర వ్యవసాయేతర వ్యాపకాలకు విచ్చలవిడిగా మళ్లించకుండా నియంత్రించేందుకు ఉద్దేశించింది నాలా యాక్ట్. వ్యవసాయ భూములను సాగేతరాలకు మార్చుకోవాలంటే భూమి యజమానులు నాలా చట్టాన్ననుసరించి దరఖాస్తులు చేసుకోవాలి. అధికారులు పరిశీలించి కొంత పన్నులు వసూలు చేసి అనుమతులు మంజూరు చేస్తారు. కార్పొరేట్లకు భూములిచ్చేందుకు ప్రభుత్వానికి నాలా చట్టం అడ్డంకిగా తయారైందని సర్కార్ భావించినట్లుంది. నాలా పన్ను రూపంలో ఏడాదికి ప్రభుత్వానికి సుమారు రూ.300-350 కోట్ల ఆదాయం లభిస్తోంది. ఈ నిధులను స్థానిక సంస్థలకు బదిలీ చేయాలి. నాలా రూపంలో లభిస్తున్న ఆదాయాన్ని పోగొట్టుకోకుండా, స్థానిక సంస్థలకు అన్యాయం జరగకుండా చూస్తామని, అందుకు అవసరమైన చట్టాలు చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఇంత రిస్క్ ఉన్నా నాలా చట్టం రద్దుకే ప్రభుత్వం సై అనడానికి 'స్వర్ణాంధ్ర విజన్ 2047' లక్ష్యమే హేతువు. ఇప్పటికే ఎకరా 99 పైసలకు 99 సంవత్సరాల లీజు ప్రాతిపదికన కారుచౌకగా వేలాది ఎకరాలను కార్పొరేట్లకు ప్రభుత్వం ధారాదత్తం చేస్తోంది.



అదానీ, ఇతరులకు వందల వేల ఎకరాలను ఉదారంగా రాసిచ్చేస్తోంది. అది చాలదన్నట్లు వాళ్లు ఎక్కడ కోరుకుంటే అక్కడ భూములిస్తామని బంపర్ ఆఫర్లు ఇస్తోంది. ఈ పూర్వరంగంలోనే నాలా చట్టం రద్దును చూడాలి. విభజన అనంతర ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రాష్ట్రంగా ఉంది. అత్యధిక ప్రజలకు సేద్యపు రంగమే జీవనాధారం. ఇక్కడే సాగు భూమి తగ్గుతోందని సామాజిక, ఆర్థిక సర్వే సహా పలు సర్కారీ నివేదికలు ఘోషిస్తున్నాయి. పంటలు సాగవుతున్న నికర భూమి 2008-09లో 168 లక్షల ఎకరాలు కాగా 2023-24లో 123 లక్షల ఎకరాలు. దశాబ్దంన్నరలో 45 లక్షల ఎకరాల్లో సాగు తగ్గింది. ఇదే సమయంలో ఆహార ధాన్యాల సాగు పది లక్షల ఎకరాల్లో తగ్గింది. ఆరున్నర లక్షల ఎకరాల వ్యవసాయ భూమి వ్యవసాయేతర అవసరాలకు మారిపోయింది. ఈ ధోరణి భూమి వినియోగానికి ప్రమాద ఘంటిక. వ్యవసాయ భూముల పరిరక్షణ ఆవశ్యకతను నొక్కిచెబుతోంది. నాలాచట్టం ఉన్నప్పుడే తక్కువ సమయంలోనే పెద్ద ఎత్తువ్యవసాయ భూములు వ్యవసాయేతరాలకు మారిపోయా యి. ఎలాంటి అనుమతులూ లేకుండా పట్టణాలు, నగరాలు, సెమి అర్బన్ శివార్లలో ని వ్యవసాయ భూముల్లో వెంచర్లు పడుతున్నాయి. ప్రణాళికా బద్ధంగా లేకపోవడంతో కొద్దిపాటి వర్షాలకు మునిగిపోతుం డటం చూస్తున్నాం. కొద్దిమేరకైనా వ్యవసాయ భూములను నాలా చట్టం కాపాడగా,అది రద్దయితే పరిస్థితి ఇంకెంత భయంకరంగా తయారవుతుందో ఊహించవచ్చు. నాలా చట్టం రద్దుకు ముందే రైతులు, వ్యవసాయ కార్మికులతో ప్రభుత్వం చర్చించాలి. వ్యవసాయ భూముల పరిరక్షణకు సమగ్ర చట్టం చేయాలి. భూమి వినియోగంపై పాలసీ తీసుకు రావాలి. ఆపని చేయకుండా నాలా చట్టాన్ని రద్దు చేస్తే రైతులకు, కూలీలకు, సేద్యానికి, ప్రజల ఆహారానికి భవిష్యత్‌లో జరిగే నష్టాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంది.

# ఊరంతా చెత్త.. చెత్త

**మెదక్,తెలంగాణ దిశ :**అసలే వర్షాకాలం... ఆపై దోమలు ఈగలు ఎక్కువ.. నిరం తరం పరిశుభ్రంగా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యం తమ సొంత మ ంటూ అధికారులు నిత్యం చెబుతున్న మాట.. ఈ మాటను నిజం చేసేలా ప్రజలు జీవన మనుగడ తో ముందుకు సాగాలని చెబుతున్నప్పటికీ మల్లాపూర్ గ్రామంలో మాత్రం అపరిశుభ్రతకు కేరాఫ్ గా నిలుస్తుంది. ట్రా క్టర్ బాగు చేసేందుకు నిధులు లేక బాగు చే యలేకగ్రామంలో గత 15 రోజుల నుంచి చెత్త ఎక్కడికక్కడ పేరుకుపోయింది. స్పందించాల్సిన అధికార యంత్రం నెలకొన్న సమస్యను పరిష్కరించడంలో విఫలమైంది. నిధు లు లేవు.. డబ్బులు ఎన్ని బయట నుంచి తీ సుకువచ్చి బాగు చేస్తామంటూ పంచాయతీ కార్యదర్శి సైతం ఆవేదన వ్యక్తం చేసే రోజులు వచ్చేశాయి. ప్రజాపాలన అంటూ ప్రభుత్వం గంభీరమైన మాటలు చెబుతున్నప్పటికీ వాస్తవ రూపంలో గ్రామాల్లో తీవ్ర ఇబ్బందుల్లో నెట్టుకొస్తున్నాయని చెప్పడంలో కోయిలకొండ మండలం మల్లాపూర్ గ్రామంమే ఉదాహరణ. గత15 రోజుల నుంచి వర్షాలు కూడా అధికంగా ఉన్నాయి... ఆపైగా గ్రామంలో చెత్త ఎక్కడికక్కడ పేరుకుపోయింది. గత ప్ర భుత్వము ఇంటింటికి తిరిగి చెత్త సేకరణ చేయాలని ట్రాక్టర్ తో పాటు గ్రామ పారిశుద్ధ్య కార్మికులను సైతం ఏర్పాటు చేసింది.ఈ ఫ్యాక్టరీ నిరంతరం జరగాలని ప్రతిరోజు ట్రా క్టర్ ద్వారా చెత్త సేకరణ జరగాలని ఆ విధా నం కొనసాగుతున్నప్పటికీ గ్రామపంచాయతీలకు నిధులు లేకపోవడంతో ట్రాక్టర్లకు జ్వ రం వస్తే చూపించే వారే దిక్కు లేకుండా పో యింది.అధికారులు సైతం చేతులెత్తేసి తా ము ఏం చేయలేమని చెప్పడం మరొక ప్రత్యేక విశేషం. ఉన్నత అధికారులు స్పందించి ప్రత్యేకంగా నిధులు సరఫరా చేయడంతో పాటు సమస్యను పరిష్కరించాలని మల్లాపూర్ గ్రామస్తులు విన్నవించుకుంటున్నారు.. చుట్టూ ముట్టు తున్న సీజన్ వ్యాధులు..: అసలే వర్షాకాలం కావడంతో కంప చెట్ల తో పాటు ఎక్కడపడితే అక్కడ మురుగునీరు కూడా ఎక్కువగా నిలిచే అవకాశాలు ఉంటున్నాయి. ఎప్పటికప్పుడు డ్రైనేజీలతోపాటు చిత్త సేకరణ సేకరిస్తూ పరిశుభ్రతకు అడుగులు వేయించవలసిన అధికారులు తాము ఏమిచేయలేమంటూ చేతులు ఎత్తిస్తే ప్రజలు ఏమైపోయినా పర్వాలేదా అనే సాంకేతాన్ని సూచిస్తుంది.డెంగీ, మలేరియా, టైఫాయిడ్, తో పాటు వివిధ రోగాల బారిన ప్రజలు పడుతున్నప్పటికీ అధికారులు చెత్త సేకరణకు చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉంది. ఇప్పటికైనా అధికార యంత్రం స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ట్రాక్టర్ బాగు చేసేందుకు నిధులు లే వు. ఎన్ని డబ్బులు అన్ని బయటనుంచి తీసుకురావాలి. తీసుకువచ్చినప్పటికీ డ బ్బులు రావడం లేదు. గ్రామంలో ఎవరైనా ముందుకు వస్తే బాగు చేస్తామని చెప్పినప్పటికీ ఎవరు ముందుకు రావ డం లేదు. దీంతో గత 12 రోజులుగా చెత్త సేకరణ చేయడం లేదు. ఎంపీటీవో కి కూడా సమాచారం అందించాను.

# ప్రైవేట్‌కు 'ఎత్తిపోత'!..?

**సాగునీటి పథకాల అప్పగింతకు సర్కారు కసరత్తు**

**రాష్ట్ర వ్యాప్తంగా 999 ప్రాజెక్టులు గుర్తింపు**

**హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ అమలు**



**శ్రీకాకుళం,తెలంగాణ దిశ :** రాష్ట్రంలోఅధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రైవేట్ జపం చేస్తోన్న టిడిపి కూటమి ప్రభుత్వం తాజాగా ఎత్తిపోతల పథకాలనూ ప్రైవేట్‌పరం చేసేందుకు సిద్ధమవుతోంది. పథకాల నిర్వహణను హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హమ్)లో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నీటిపారుదల అభివృద్ధి సంస్థ అధికారుల కు ఇప్పటికే సర్క్యులర్ జారీ చేసింది. జిల్లాలో మరమ్మతులకు గురైన ఎత్తిపోతల పథకాలు, కొత్తగా నిర్మించాల్సిన పథకాలపై నివేదిక రూపొందించాలని ఆదేశించింది. రిపేర్లకు, కొత్త పథకాల నిర్మాణాలకు ఎంతేసి మొత్తంలో నిధులు అవసరమవుతాయో నివేది కలు తయారు చేయాలని సూచించింది. దీంతో, ఆ మేరకు అధికా రులు కసరత్తు మొదలుపెట్టారు. ఎత్తిపోతల పథకాలను హమ్ మోడల్‌లో అప్పగించేందుకు ఈ నెల మొదటి వారంలో అమరావ తిలో జిల్లాల అధికారులతో వర్క్‌షాప్ జరిగింది. ఈ వర్క్‌షాపులో ఆ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 999 ఎత్తిపోతల పథకా లను గుర్తిం చారు. ఇవి 8.13 లక్షల ఎకరాలకు సాగునీరందిస్తున్నా యి. ఎత్తిపోతల పథకాలకు ఎంతమేర నిధులు కావాలో నివేదికల ను పంపాలని ప్రభుత్వం సూచించడంతో అధికారులు వీటి తయారీలో నిమగమయ్యారు. పథకాల నిర్వహణకు అవసరమైన నిధుల లెక్క తేలిన తర్వాత ప్రభుత్వం వీటికి టెండర్లను పిలవనుం దని సమా చారం. టెండర్లలో ఎంపికైన ప్రైవేట్ వ్యక్తులకు ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కోసంహమ్ మోడల్‌లో పదేళ్లపాటు అప్పగిం చనున్నారు.వారికి లబ్ధి కూర్చే విధంగా దీని రూపకల్పన ఉంది. ముందుగానే 40 శాతం నిధులు ప్రైవేట్ వ్యక్తులకు చెల్లింపు!: పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి)లో కొన్ని అంశాలను సవరించి హమ్ విధానాన్ని రూపొందించినట్లు సమాచారం. పిపిపి బిల్డ్ ఆపరేట్ సిస్టమ్(బిఒటి) కంటే హమ్ మోడల్ ప్రైవేట్ వ్యక్తులకు రిస్క్ లేకపోవడంతోఈ విధానాన్ని ఎత్తిపోతల పథకాలకు ప్రభుత్వం అమలు చేయనుంది. హమ్‌మోడల్‌లో 40శాతంనిధుల ను ప్రభుత్వం ముందు గానే ప్రైవేట్ వ్యక్తులకు చెల్లించనుంది. పథకాల నిర్వహణలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తితే ప్రభుత్వం అదనంగా సాయం అందించనుంది. ఎత్తిపోతల పథకాలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించ డంతో అంతిమంగా దాని భారం రైతులపై పడనుందన్న చర్చనడుస్తో ంది. పంపుహౌస్‌ల నిర్మాణం, మోటర్లు, విద్యుత్తు బిల్లులకు అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు అవకాశం ఉండడంతో రైతుల నుంచి ఆ మేరకు డబ్బులు వసూలు చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు అధికారులు చెప్తున్నారు. ఇప్పటికే సాగునీటి ప్రాజెక్టుల ద్వారా నీటిని పొందుతున్న రైతుల నుంచి ఎకరాకు పథకాలకూ ఎకరాకు ఎంత వసూలుచేస్తే బాగుంటుందన్నఆలోచన చేస్తున్నట్లు సమాచారం.

# ఖజానాకు భారంగా తాయిలాలు

**విజయవాడ,తెలంగాణ దిశ:**ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో సంక్షేమ పథకాల పేరుమీద జరుగుతున్న తాయిలాల పంపకం ఖజానాకు పెనుభారంగా మారుతోంది. గతంలో వైసిపి, ప్రస్తుత కూటమి పోటీపడి మరీ అప్పుల మీద అప్పులు చేస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. నిజానికి అవసరంలో ఉన్న పేదలను ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంది. కానీ దానకర్ణులు అనిపించుకోవడం కోసం సరైన రాబడి రాకుండానే ఇలా ప్రభుత్వాలు సంక్షేమ పథకాల కోసం అప్పుల మీద అప్పులు చేస్తూ వెల్ఫేర్ స్కీమ్ అమలు చేస్తున్న తీరు మేధావి వర్గాల్లో ఏపీ భవిష్యత్తుపై ఆందోళన పెంచుతోంది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 2024 లో దిగిపోయేసరికి కేవలం సంక్షేమ పథకాలు కోసం ప్రతి ఏటా70వేలకోట్ల వరకూ ఖర్చుపెట్టినట్టు ఆయనే స్వయంగా చెప్పుకున్నారు. దీనికోసం వివిధ కార్పొరేషన్లలోని డబ్బులు సైతం వాడేసారని, ప్రభుత్వ ఆస్తులు తాకట్టుపెట్టి మరీ అప్పులు తెచ్చారని టిడిపి, జనసేన తీవ్రంగా ఆరోపించేవి. ఏపీలో అభివృద్ధి పూర్తిగా పడకేసింది అనేది వారి ప్రధాన విమర్శగా ఉండేది. అమ్మ ఒడి, నాడు -నేడు లాంటి పథకాల వల్ల చాలామందికి మేలు జరిగిన మాట వాస్తవమే అయినా మిగిలిన అనేక పథకాల వల్ల రాష్ట్ర అభివృద్ధి కుంటుపడింది అనేది చాలామంది ఎనలిస్ట్ లు, ఆర్థిక వేత్తల అభిప్రాయం. అటు అమరావతి పక్కకు పోయి, మూడు రాజధానుల వ్యవహారం బెడిసి కొట్టి, పోలవరం ప్రాజెక్టు అతిగతీ లేని పరిస్థితుల్లో పడిపోవడం తో చివరికి సంక్షేమ పథకాలు సైతం జగన్ ప్రభుత్వాన్ని కాపాడలేకపోయాయి. అప్పట్లో రాష్ట్రం లోని రోడ్ల పరిస్థితులపై సామాన్యులు, ఆటో డ్రైవర్లు, వాహనదారులు తీవ్ర అసంతృప్తి వెళ్ళబుచ్చేవారు. విచిత్రంగా వీరిలో చాలామంది సంక్షేమ పథకాల లబ్ది దారులే కావడం విశేషం. అంటే ప్రజలకు సంక్షేమంతో పాటుగా అభివృద్ధి, కనీస సౌకర్యాలు ముఖ్యమనేది చాలా స్పష్టంగా పాలకులకు తెలియజేసిన ఎన్నికల ఫలితాలు అవితెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ప్రో డెవలప్మెంట్ లీడర్గా చంద్రబాబు కు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఎన్ని విమర్శలు వచ్చినా ఆర్థిక పరమైన సంస్కరణలకు ఏమాత్రం వెనుకాడే వ్యక్తి కాదని చంద్రబాబు నాయుడు పేరు తెచ్చుకున్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014 ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబుకు పట్టం కట్టడానికి ముఖ్యమైన కారణం ఇదే. 2024 ఎన్నికల్లోనూ ప్రజలు చంద్రబాబుపై రాష్ట్ర అభివృద్ధి అనే యాంగిల్ లోనే ప్రధానంగా ఓట్లు వేశారు. కేవలం సంక్షేమ పథకాలు కోసమే అయితే ఆ ఓటు జగన్ కే వేసి ఉండేవారన్న అభిప్రాయం చాలా మంది రాజకీయ నేతల నుండి వెలువడుతోంది. కానీ చంద్రబాబు మాత్రం సంక్షేమ పథకాలలో కూడా తన ముద్ర చూపే దిశగా ఒకదాని వెంట ఒకటి పథకాలు అమలుచేసుకుంటూ వెళ్తున్నారు. 2024 ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే డెస్ప రేషన్ తో ఇచ్చిన హామీలపై అప్పట్లోనే మేధావివర్గాల నుంచి విమర్శలు వెలువడ్డాయి. ముఖ్యంగా 20లక్షల మంది యువకులకు నెల నెలా 3000 చొప్పున ఇస్తామన్న నిరుద్యోగ భృతి, 18 ఏళ్లు దాటిన మహిళలకు నెలకు 1500 చొప్పున ఇస్తామన్న హామీ లపై అవెలా సాధ్యమన్న విమర్శలు బలంగా వచ్చాయి. దానికి తగ్గట్టే ఇటీవల రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు కూడా " మహిళలకు 1500 చొప్పున ఇవ్వాలంటే రాష్ట్రాన్ని అమ్మేయాలంటూ " ఏపీ ఆర్థిక పరిస్థితి గురించి చెప్పకనే చెప్పారు. ఎన్నడూ లేనట్టు మూడు లక్షల ఇరవై రెండు వేల కోట్లతో ప్రవేశ పెట్టిన 2025-26 ఏపీ బడ్జెట్లో కూడా వీటి పై స్పష్టత ఇవ్వలేదు. అయినప్పటికీ బడ్జెట్లో అధిక భాగం సంక్షేమ పథకాలకు కేటాయించారు. ఏపీ జీవనాడి అయిన పోలవరానికి బడ్జెట్ లో కేటాయించింది 6300 కోట్లు మాత్రమే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతున్నామని చెబుతూనే ఆర్థిక మంత్రి రెవిన్యూ లోటు 33 వేల కోట్లు, ద్రవ్య లోటు దాదాపు 80000 కోట్లుగా పేర్కొన్నారు. సంక్షేమ పథకాల మాట ఎలా ఉన్నా ఏపీ ప్రభుత్వం నుంచి ప్రజలు కోరుకుంటున్నవి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడం, రాజధాని కి ఒక రూపం రావడం. వీటితోపాటు గుంతలు లేని రోడ్లు,లోపాలు లేని విద్య వైద్య సౌకర్యాలు. ప్రస్తుతం ఒకరిపై ఒకరు పోటీపడి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు ప్రభుత్వం నుంచి కోరుకుంటున్న అంశాలకు అడ్డుకట్టుగా మారిపోయే ప్రమాదం లేకపోలేదని ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి ఈ సంక్షేమ పథకాల హామీ లను మరింతగా పెంచే పనిలో కచ్చితంగా రాష్ట్రం లోని పార్టీలు పడతాయి. నిజం చెప్పాలంటే జగన్,చంద్రబాబు ఒక విధమైన పులి స్వారీ చేస్తున్నారనే చెప్పాలి. సవారీ చెయ్యలేరు.. అలాగని కిందకు దిగనూ లేరు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకోకుండా


ఉచిత హామీలతో పరుగులు పెట్టడంపై అన్ని రాజకీయ పార్టీలు కలిసికట్టుగా చర్చించి ఒక కీలక నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వచ్చేసిందని అభిప్రాయపడ్డారు సీనియర్ రాజకీయవేత్త, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్. ఆయన ప్రస్తుతం జాతీయ పార్టీ బిజెపిలో సభ్యుడిగా ఉన్నారు. ఇలా అన్ని పార్టీలు ఉచితాలకు సంబంధించిన హామీలపై ఒక బ్రేకుల్లేని విధానంతో ముందుకు సాగడం భవిష్యత్తులో ఆర్థిక వ్యవస్థకు చేటు చేయడంతో పాటు పేదలను మరింత పేదలుగా మార్చేసే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు.

## రోడ్డు పనులు ప్రారంభించిన మాజీ సర్పంచ్ సమ్మయ్య

**కమాన్‌పూర్,తెలంగాణ దిశ :** పాలకుర్తి మండలంజీడి నగర్ మాజీ సర్పంచ్‌సుర సమ్మయ్య రోడ్డు పనులను ప్రారంభించారు.జీడి నగర్ గ్రామపంచాయతీ సాధారణ నిధుల నుండి 5 లక్షల రూపాయలు తో తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుర్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పనులను పూర్వ ప్రగతి పనుల జాతర లోభాగంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు పొదుసు కొమరమ్మ ఎల్ల స్వామి పల్లెపు కనకయ్య పల్లెపు ఎల్లయ్య ముదుగుల కనకయ్య రాజు మహేందర్ సంపంగి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# గంట చూసినా గండమే!



డిజిటల్ కంటి ఒత్తిడి.. ఆధునిక ఆరోగ్య సంక్షోభంగా మారుతున్నది. రోజుకు ఒక గంటసేపు స్మార్ట్‌ఫోన్‌తో గడిపినా.. ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నది. మానసిక, శారీరక ఇబ్బందులను కలిగిస్తున్నది. 'జర్నల్ ఆఫ్ ఐ మూమెంట్ రీసెర్చ్'లో ప్రచురితమైన తాజా అధ్యయనం.. ఈ విషయాన్ని వెల్లడించింది. రీల్స్ చూడటం, ఈ బుక్స్ చదవడం లాంటివి.. తీవ్రమైన కంటి అలసట, ఆందోళనతోపాటు నిద్ర సమస్యలనూ కలిగిస్తున్నట్లు తేల్చింది. భారతీయ యువతలో స్మార్ట్‌ఫోన్ వాడకం, కంటి సమస్యలపై ఈ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రోజుకు కనీసం గంటసేపు స్మార్ట్‌ఫోన్ వినియోగిస్తున్న వారి హెల్త్ డేటాను పరిశీలించారు. స్మార్ట్‌ఫోన్‌లో ఈ-బుక్ రీడింగ్, వీడియోలు చూడటం, సోషల్ మీడియా రీల్స్ (చిన్న వీడియోలు) ఉపయోగించడం లాంటి కార్యకలాపాలను రికార్డ్ చేశారు. ఈ సర్వేలో పాల్గొన్నవారిలో 60 శాతం మంది స్మార్ట్‌ఫోన్‌ను ఎక్కువసేపు ఉపయోగించిన తర్వాత తీవ్రమైన అసౌకర్యాన్ని అనుభవించినట్లు చెప్పారు. కంటి అలసట, మెడ నొప్పి, చెయ్యి లాగడం లాంటి లక్షణాలు ఉన్నట్లు వెల్లడించారు. 83 శాతం మందిలో ఆందోళన, నిద్రాభంగం, మానసిక అలసట వంటి రుగ్మతలను ఎదుర్కొంటున్నట్లు చెప్పుకొచ్చారు. ఇందుకు గల కారణాలను అధ్యయనకారులు వివరిస్తూ.. సోషల్ మీడియా రీల్స్ స్మార్ట్‌ఫోన్ స్క్రీన్ వైవిధ్యాలను పెంచుతాయని అంటున్నారు. వీడియోలకు తగ్గట్టుగా స్క్రీన్ బ్రైట్‌నెస్ పెరగడం, తగ్గడం జరుగుతుంది. ఇక ఈ బుక్స్‌లో చిన్నచిన్న అక్షరాలను చదవడం.. కళ్లపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇలాంటి మార్పుల కారణంగా కనుపాప తీవ్రంగా ప్రభావితం అవుతుంది.

ఇక ఒకేసారి 20 నిమిషాలకు మించి స్మార్ట్‌ఫోన్ వాడితే.. శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. డిజిటల్ పరికరాలు విడుదలచేసే నీలికాంతికి ఎక్కువసేపు గురికావడం వల్ల కంటి అలసట, నిద్ర రుగ్మతలు, దృశ్య సంబంధిత సమస్యలు వస్తాయని సర్వే ప్రతినిధులు హెచ్చరిస్తున్నారు. డిజిటల్ పరికరాలపై గడిపే సమయం మాత్రమే కాకుండా.. ఉపయోగిస్తున్న కంటెంట్ కూడా ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. ఈ క్రమంలో స్మార్ట్‌ఫోన్ వినియోగంపై నియంత్రణ ఉండాలని సూచిస్తున్నారు.

# భారీగా తగ్గనున్న మెడికల్ కేర్ ప్రొడక్ట్స్

ముంబై: ప్రధాని నరేంద్రమోదీ.. భారత ప్రజలకు ఒక హామీ ఇచ్చారు. దీపావళికి డబుల్ ధామాకా ఇస్తామని ప్రకటించారు. జీఎస్టీ (వస్తు, సేవల పన్ను) విధానంలో కీలక సంస్కరణలను ఈ దీపావళి నాటికి అమలు చేస్తామని తెలిపారు. ఈ సంస్కరణలు సామాన్య ప్రజలు, చిన్న వ్యాపారులు, మధ్య మరియు చిన్న తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈలకు) ఊరట కలిగించనున్నాయి. ఈ మార్పుల ద్వారా రోజువారీ వినియోగ వస్తువుల ధరలు తగ్గనున్నాయని, ఆర్థిక వృద్ధికి ఊతమిచ్చే విధంగా జీఎస్టీ వ్యవస్థ సరళీకరణ జరుగుతుందని మోదీ సూచించారు. ప్రధానమంత్రి మోదీ ప్రకటన ప్రకారం, జీఎస్టీ విధానంలో "తదుపరి తరం సంస్కరణలు" (జీఎస్టీ 2.0) ఈ దీపావళి నాటికి అమలులోకి వస్తాయి. ప్రస్తుత జీఎస్టీ నిర్మాణంలో ఐదు పన్ను స్లాబ్‌లు (0%5%,12%,18%, 28%), విలాసవంతమైన, హానికర వస్తువులపై అదనపు సెస్ ఉన్నాయి. సంస్కరణలతో స్లాబ్‌లు సరళీకరించనున్నారు. దీంతో ప్రస్తుత 12% స్లాబ్‌ను రద్దు చేసి, ఈ స్లాబ్‌లోని వస్తువులను 5% లేదా 18% స్లాబ్‌లకు బదిలీ చేయాలనే ప్రతిపాదన ఉంది. దీనివల్ల జీఎస్టీ నిర్మాణం సరళమవుతుంది. రోజువారీ వినియోగ వస్తువులు, గృహోపకరణాలు, ఆరోగ్య సంబంధిత ఉత్పత్తులపై జీఎస్టీ రేట్లను తగ్గనున్నాయి. 28% స్లాబ్‌లోని వస్తువులలో 90% వస్తువులు 18% స్లాబ్‌కు, 12% స్లాబ్‌లోని 99% వస్తువులు 5% స్లాబ్‌కు మారే అవకాశం ఉంది. విలాసవంతమైన మరియు హానికర వస్తువులపై విధించే కంపెన్సేషన్ సెస్‌ను 40% ఏకరీతి రేటుగా మార్చాలని ప్రతిపాదన. ఇది ప్రస్తుత సెస్ రేట్లను (1% నుంచి 290% వరకు) సరళీకరిస్తుంది. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ సమస్యలను పరిష్కరించడానికి ఇన్‌వర్టెడ్ డ్యూటీ నిర్మాణాన్ని సరిచేయడం, రిఫండ్ ప్రక్రియలను సరళీకరించడం లక్ష్యంగా ఉంది. ప్రధానమంత్రి మోదీ స్పష్టమైన వస్తువుల జాబితాను పేర్కొనకపోయినప్పటికీ, నిపుణుల అంచనాల ప్రకారం.. కొన్ని రోజువారీ వినియోగ వస్తువుల ధరలు తగ్గే అవకాశం ఉంది. రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండీషనర్లు, ఇతర గృహ వినియోగ ఉత్పత్తులపై 28% నుంచి 18%కి జీఎస్టీ తగ్గవచ్చు. ఫ్రూట్ జ్యూస్‌లు, బటర్, చీజ్, కండెన్స్‌డ్ మిల్క్, డ్రై ఫ్రూట్స్, సాసేజ్‌ల వంటి ఉత్పత్తులు 12% లేదా 28% నుంచి 5% లేదా 18% స్లాబ్‌కు మారవచ్చు. మెడికల్ గ్రేడ్ ఆక్సిజన్, గాజ్, బ్యాండేజ్‌లు, డయాగ్నస్టిక్ కిట్‌ల వంటి ఆరోగ్య సంబంధిత ఉత్పత్తులపై జీఎస్టీ తగ్గే అవకాశం ఉంది. ఆరోగ్య, జీవన బీమా ప్రీమియంలపై ప్రస్తుత 18% జీఎస్టీని 12% లేదా 5%కి తగ్గించాలని చర్చలు జరుగుతున్నాయి, దీనివల్ల బీమా సేవలు మరింత అందుబాటులోకి వస్తాయి. 10 రూపాయల లోపు ధర ఉన్న ఎఫ్ఎంసీజీ ఉత్పత్తులు (షాంపూ, సబ్బు వంటి చిన్న సాచెట్‌లు) 5% స్లాబ్‌లోకి వచ్చే అవకాశం ఉంది. జీఎస్టీ సంస్కరణలు ఆర్థిక వృద్ధి, సామాన్య ప్రజల జీవన నాణ్యతపై గణనీయమైన ప్రభావం చూపనున్నాయి. ధరల తగ్గింపు వల్ల వినియోగం పెరిగి, ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిస్తుంది. లాఫర్ కర్వ్ సిద్ధాంతం ప్రకారం, తగ్గిన పన్ను రేట్లు ఎక్కువ మందిని జీఎస్టీ వ్యవస్థలోకి తీసుకొస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సరళీకృత పన్ను విధానం, తగ్గిన రేట్లు వ్యాపార వ్యయాలను తగ్గిస్తాయి, దీనివల్ల ఈ రంగం బలోపేతమవుతుంది. అయితే పన్ను రేట్ల తగ్గింపు వల్ల ప్రభుత్వ ఆదాయంలో సుమారు 0.15% జీడీపీ నష్టం (500 బిలియన్ రూపాయలు) జరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, దీర్ఘకాలంలో వినియోగం, పన్ను వసూళ్ల పెరుగుదల ఈ నష్టాన్ని భర్తీ చేస్తుందని భావిస్తున్నారు. ఈ సంస్కరణలు దీర్ఘకాలంలో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. రెండు స్లాబ్‌ల విధానం ద్వారా వ్యాపారాలకు నియమ నిబంధనలు సరళమవుతాయి, పన్ను వివాదాలు తగ్గుతాయి. రోజువారీ వస్తువుల ధరల తగ్గింపు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. సెస్ రద్దు, రేట్ల సరళీకరణ ద్వారా దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుంది.

## విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

**జిల్లాకు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తేవాలి. ఎమ్మెల్యే జిఎస్ఆర్**

జయశంకర్ భూపాలపల్లి,తెలంగాణ దిశ: విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి మన జిల్లాకు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తేవాలని శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆచార్య జయశంకర్ సార్ విగ్రహం నుండి అంబేద్కర్ స్టేడియం వరకు ఏర్పాటు చేసిన క్రీడా దినోత్సవ రన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే పాల్గొని క్రీడా జ్యోతిని వెలిగించి జెండా ఊపి క్రీడా రన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడలకుప్రాధాన్యతనిస్తూ క్రీడా యూనివర్సిటీతో పాటు జిల్లా కేంద్రాలలో క్రీడామైదానాలను ఏర్పాటు చేస్తూ క్రీడలకు ప్రాధాన్యత నిస్తుందని అన్నారు. ఎప్రభుత్వం విద్యాతో పాటు సమాంతరంగా క్రీడలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేసిందని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశ్యంతో అన్ని జిల్లా కేంద్రాలలో క్రీడా మైదానాల ఏర్పాటు మొదలు పెట్టడం జరిగిందని యువత మత్తు పదార్థాలకు ఇతర వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరచాలని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకాంక్షించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆచార్య జయశంకర్ విగ్రహం నుండి డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ క్రీడా మైదానం వరకు జాతీయ క్రీడా దినోత్సవ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, వివిధ శాఖల అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెండా ఊపి రన్ ప్రారంభించి క్రీడా జ్యోతి తో రన్ ప్రారంభించారు. ప్రజల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే కాకుండా,

శారీరక దృఢత్వం, ఆరోగ్యకరమైన జీవనశైలికి క్రీడల ప్రాధాన్యతను ఈ సందర్భంగా ప్రముఖులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మీ, జిల్లా క్రీడల శాఖ అధికారి రఘు, అధికారులు, అనధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.బి



# స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ రణం

**34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ప్రకటన**



**విశాఖపట్టణం,తెలంగాణ దిశ:** విశాఖ స్టీల్ ప్లాంట్ చుట్టూ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. ప్రైవేటీకరణ అంశం గత కొన్నేళ్లుగా కుదిపేస్తోంది. అయితే ఈ ప్లాంట్ విషయంలో మాత్రం కేంద్రం అనుసరిస్తున్న తీరు అనుమానాలకు తావిస్తోంది. కొద్ది రోజుల కిందట కేంద్ర ప్రభుత్వం ఆర్థిక ప్యాకేజీ ప్రకటించింది. దీంతో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అనేది జరగదని అంతా భావించారు. కూటమి నేతలు సైతం స్టీల్ ప్లాంట్ విషయంలో అనేక రకాలుగా భరోసా కల్పిస్తూ.. నమ్మకమైన ప్రకటనలు చేశారు. అయితే ఇటువంటి పరిస్థితుల్లో తాజాగా ఓ పరిణామం జరిగింది. స్టీల్ ప్లాంట్ యాజమాన్యం పలు విభాగాలను ప్రైవేటు పరం చేసేందుకు టెండర్లు జారీచేసింది. దీంతో కార్మికులతో పాటు ఉద్యోగుల్లో టెన్షన్ మొదలైంది. ప్రైవేటీకరణ లో భాగంగానే ఇలా చేస్తున్నారన్న అనుమానాలు మొదలయ్యాయి. కార్మికులు,ఉద్యోగులు ఆందోళన బాట పడుతున్న నేపథ్యంలో ఒక్కో విభాగాన్ని ప్రైవేటుపరం చేయడంపై విస్మయం వ్యక్తం అవుతోంది. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం అనుకున్నది సాధించి తీరుతుందని ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ అనేది ఇప్పటిది కాదు. ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ చేసి తీరుతామని కేంద్రం పలుమార్లు స్పష్టం చేసింది. అదే సమయంలో వివరణ కూడా ఇచ్చింది. ఒకవైపు ప్రైవేటీకరణకు సంబంధించి ప్రకటనలు వచ్చాయి. మరోవైపు కేంద్ర మంత్రులు నేరుగా వచ్చి స్టీల్ ప్లాంట్ విషయంలో భరోసా ఇచ్చే ప్రయత్నాలు చేశారు. ప్లాంట్ ఉత్పత్తులకు సంబంధించి ఆర్థిక ప్యాకేజీ పదకొండు వేల కోట్ల రూపాయలను అందించింది కేంద్రం. దీంతో ప్రైవేటీకరణ అనేది నిలిచిపోయిందని అంతా భావిస్తున్న తరుణంలో ఆజాగా వెలువడిన ఒక నోటిఫికేషన్ సరికొత్త సమస్యను తెరమీదకు తెచ్చింది. అంచలంచెలుగా.. దశలవారీగా ప్లాంట్ ను ప్రైవేటు పరం దిశగా అడుగులు పడుతున్నట్లు స్పష్టమవుతోంది. కర్మాగారాన్ని రక్షిస్తామని యాజమాన్యం ఒక వైపు ప్రకటనలు చేస్తూనే ఉన్నా.. మరోవైపు దశలవారీగా విభాగాలను ప్రైవేటీకరించేందుకు సిద్ధపడుతుండడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది. స్టీల్ ప్లాంట్ లో చాలా రకాల విభాగాలు ఉంటాయి. అందులో ప్రస్తుతం 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ఉక్కు యాజమాన్యం నోటిఫికేషన్ జారీ చేసింది. దీనిపై ఉద్యోగులతో పాటు కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. యాళ్ల తరబడి నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తూ వచ్చారు. అయినా సరే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. ఒక పద్ధతి ప్రకారం స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించేందుకు అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటివరకు కొన్ని విభాగాలను ప్రైవేటీకరించేందుకు వరుసగా నోటిఫికేషన్లు జారీచేసింది యాజమాన్యం. తాజాగా ఒకేసారి 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ప్రకటన విడుదల చేసింది. దీంతో కార్మికులతో పాటు ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారు. ఒకవైపు ప్లాంట్ కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెబుతోంది. ఇప్పుడు ఒక్కో విభాగాన్ని ప్రైవేటుపరం చేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టింది. వాస్తవానికి ఎట్టి పరిస్థితుల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాదని కూటమి నేతలు హామీ ఇచ్చారు. కేంద్రంలో ఇప్పుడు తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామి. ఆపై పవన్ కళ్యాణ్ సైతం గుర్తింపు కలిగిన నాయకుడిగా ఉన్నారు. ఆయన సైతం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరిస్తే ఊరుకోమని హెచ్చరించారు కూడా. ప్లాంటు భవితవ్యం పై చాలా రకాలుగా హామీలు ఇచ్చారు. మరింత కష్టపడి ప్లాంట్ ఉత్పత్తిని కూడా పెంచాలని సూచించారు. దీంతో రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తున్నారు ఉద్యోగులతో పాటు కార్మికులు. ఇలా చేస్తున్న క్రమంలో ఒక్కో విభాగాన్ని ప్రైవేట్ పరం చేయడం మాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు. ఒకవేళ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరిగితే కూటమి నేతలపై సైతం ఒత్తిడి పెరగడం ఖాయం.

# ఆందోళనకు సిద్ధమవుతున్న ఉద్యోగ సంఘాలు..?

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** పదవీ విరమణ జరిగి రెండేళ్లయినా రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కూడా రావడం లేదు. పెండింగ్ బిల్లులు చెల్లించడం లేదు.. చివరికి హెల్త్ స్కీమ్ కూడా సక్రమంగా అమలు చేయడం లేదంటున్నారు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు. తమవి గొంతెమ్మ కోరికలేం కాదంటున్నారు. హామీల అమలుపై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతోనే జంగ్ సైరన్ మోగించారు ప్రభుత్వ ఉద్యోగులు. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ఉద్యమ బాట పట్టాయి. హామీల అమలు కోసం కార్యాచరణ ప్రకటించాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరిం చలేదని సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతిచ్చామని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కూడా తమ సమస్యలకు పరిష్కారం లభించడం లేదని ఉద్యోగులు వాపోయారు. పదవీ విరమణ చేసిన వారికి సర్దుబాటు బిల్లులు ఇవ్వకపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పెన్షనర్లు. హెల్త్ స్కీమ్ కూడా సక్రమంగా అమలు కావడం లేదంటూ ఉద్యోగులు ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీలు వేస్తామని చెప్పి టైమ్ పాస్ చేస్తోందని మండిపడ్డారు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ నేతలు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం చేయక తప్పని పరిస్థితి ఏర్పడిందంటు న్నారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో పాత పెన్షన్ సాధన సదస్సు నిర్వహిస్తామన్నారు. సెప్టెంబర్ 8 నుంచి రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్రలు చేపడతామని తెలిపారు. అక్టోబర్ 12న చలో హైదరాబాద్ నిర్వహిస్తామని ఉద్యోగుల జేఏసీ ప్రకటించింది. పెండింగ్‌లో ఉన్న 5 డీఏలు చెల్లించాలని, నెలకు 700 కోట్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ అమలు, పీఆర్సీ అమలు, జీఓ 317 బాధితులకు న్యాయం చేయడంతో పాటు ఉద్యోగుల వేతన సమస్య పరిష్కారించాలం టూ తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ జంగ్ సైరన్ మోగించింది. ఇటు ఏపీ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించింది. 12వ వేతన సంఘం (పీఆర్సీ) కమిషన్ చైర్మన్‌ను వెంటనే నియమించాలని, మధ్యంతర భృతి (ఐఆర్) తక్షణమే ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న 3 డీఏల్లో 2 వెంటనే ఇవ్వాలని పలు ఉద్యోగ సంఘాల నేతలు ప్రభుత్వానికి విన్నవించారు. అదేవిధంగా 11వ పీఆర్సీ, డీఏ బకాయిలను కూడా చెల్లించాలని కోరారు. ఏ ఉద్యోగికి ఎంత బకాయి ఉందో పే-స్లిప్పుల్లో పేర్కొనాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఆర్థికేతర, ఆర్థిక సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల ఆర్థికపరమైన అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్తానని, ఆర్థికేతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని సీఎస్ ఉద్యోగ సంఘాలకు హామీ ఇచ్చారు. హామీల అమలు కోసం తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ఉద్యమ బాట పడితే.. ఏపీ ఉద్యోగ సంఘాలు ప్రభుత్వానికి వినతులతో సరిపెట్టారు.

# డబుల్ ఇంజన్ లేకుంటే పట్టించుకోరా?

రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం లేకుంటే...అక్కడ అభివృద్ధి పనులు సాగవా? అక్కడి ప్రజలను దేశప్రజలుగా బిజెపి చూడడం లేదా...రాష్ట్రం ఏదైనా బిజెపి అధికారంలో ఉండి డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే సహకారం అందిస్తారా? ఇప్పుడు తెలంగాణ విషయంలో అదే కనిపిస్తోంది. ఎపితో పోలిస్తే తెలంగాణ పట్ల నిర్లక్ష్య వైఖరి కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండొచ్చు గాక..ప్రజలనుపీడించడం ఎందుకు. పథకాలను ఆపడం ఎందుకు..నిధులను ఆపడం ఎందుకు...గత పదేళ్ల బిఆర్ఎస్ హయాంలోనూ... ఇప్పుడు కాంగ్రెస్ హయాంలోనూ ఇదే జరుగుతోంది. అవినీతి జరిగితే చర్యలు తీసుకోరు. కేవలం విమర్శలు చేసి ఊరుకుంటున్నారు. ఇలా చేయబట్టే కాళేశ్వరం విషయంలో లక్షకోట్లు తెలంగాణ ప్రజలు మునిగారు. ఇక ఎపిలో ఈ ఏడాదిలో నిధులు వరదలా పారుతున్నాయి. కేంద్రమంత్రులు ఎపికి క్యూ కట్టారు. వరాలు కోరుదు ఆలస్యం అన్నట్లుగా అన్నీ నెరవేరుస్తున్నారు. అక్కడి కేంద్రమంత్రులు నిలబడి సమస్యలను ప్రస్తావిస్తూ.. పరిష్కారాలు వెదుకుతున్నారు. దీనికి ఎవరికీ అభ్యంతరం లేదు. అక్కడా అభివృద్ధి జరగాల్సిందే. కానీ తెలంగాణను వెనకేయడం మాత్రం సరికాదు. కానీ తెలంగాణలో మాత్రం ఇద్దరు కేంద్ర మంత్రులు దుమమెత్తి పోయడానికే ఉన్నారు. నిరంతరాయంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టడానికే సరిపోతోంది. రాజకీయంగా తిట్టు ఎలా ఉన్నా...ఢిల్లీ స్థాయిలో నిలబడి తెలంగాణకు రావాల్సిన నిధులు, పనులను సాదించాల్సి ఉంది. కానీ బండి సంజయ్, కిషన్ రెడ్డిలు అలా చేయడం లేదు. నిస్సిగ్గుగా.. నిర్లజ్జగా తెలంగాణ పట్ల చూపిస్తున్న విక్ష గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. నిజంగానే మోడీ తెలంగాణ పట్ల కక్షసాధింపు చాటుకున్నారు. ఒక్క పైసా కూడా కేటాయింపులు లేకుండా కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారు. మొన్నటి బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు. ఇందులో నూటికినూరు శాతం నిజం. కేవలం ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకు మాత్రమే మేలు కలిగేలా తీసుకున్న నిర్ణయాలు సరికాదు. నిజానికి తెలంగాణ లేదా ఏ రాష్ట్రం అభివృద్ధి చెందినా అది దేశం అభివృద్ధికిందకే లెక్క. కానీ అలాంటి ప్రతిపాదన లు తెలంగాణ విషయంలో ఏమీ జరగలేదు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పలుమార్లు ఢిల్లీ చుట్టు తిరిగి వినతిపత్రాలు సమర్పించినా..సున్నా చూపారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం చుట్టూ తిరుతామని, అభివృద్ధి వేరు, రాజకీయాలు వేరని సిఎం రేవతం పదేపదే చెబుతున్నారు. ఏనాడు కూడా రాష్ట్రానికి సంబంధించిన పనులు, నిధులపై సిఎం రేవంత్‌తో ఇద్దరు కేంద్రమంత్రులు చర్చించ లేదు. ఎన్నో ఆశలతో ఇచ్చిన వినతిపత్రాల ను చిత్తు కాగితాల కింద మార్చినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణకే కాదు దేశం మొత్తం మీద బిజెపియేతర రాష్ట్రాల పరిస్థితి ఇలాగే ఉందేమో. అధికారంలో తాము లేకపోతే పట్టించు కోబోమని చెప్పకనే చెబుతున్నారు. అలాగే పేదలను గట్టెక్కించే ప్రయత్నాలు జరగలేదు. ధరలు ఎలా తగ్గించాలో చెప్పడం లేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఎలాంటి చర్య లూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉద్యోగాలుసృష్టిస్తా మని ఘనంగా పేర్కొన్నా అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటా యింపూ కనపడ లేదు. ఉద్యోగాలు సృష్టిస్తామన్న మాట,గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీలన్నీ డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్న రైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గోసింది. పాలమూరు-రంగారెడ్డి విషయం పేర్కొనలేదు. ట్రిపుల్ ఆర్ గురించి మాట్లాడడంలేదు. తెలంగాణలోని ప్రాజెక్టులను జాతీయ హోదా ఇవ్వాలని 10 ఏళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నా ఆ దిశగా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణం. గత 10 ఏళ్లుగా ప్రతి బడ్జెట్‌లో తెలంగాణ కు కేంద్రం మొండిచేయి చూపడంతో పాటు, అనేక పనులను పెండింగ్‌లో పెడుతున్నారు. కంటోన్మెంట్ నుంచి కరీంనగర్, నిజామాబాద్ రోడ్ల విస్తరణ 12 ఏళ్లయినా ముందుకు సాగడం లేదు. విభజన సమస్యలకు చాపచుట్టేశారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి బిజెపికి చెందిన ఎంపిలను ఎనిమిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోడీ నిధులు కేటాయించక పోవడం దారుణం కాక మరోటి కాదు. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం మాత్రం కనీసం పట్టించుకోవడం లేదు. తెలంగాణ లోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఏఐబిపి స్కీంలోకి తీసుకోకపోవడం విశేషం. తెలంగాణకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వంఒక్క కొత్త ప్రాజెక్టును ప్రకటించలేకపోవడం విశేషం. సిరిసిల్లకు మెగా పవర్‌లూమ్ క్లస్టర్, వరంగల్ టెక్స్‌టైల్ పార్కుకు ఆర్థిక సాయం, తెలంగాణలోని ఇండస్ట్రియల్‌కారిడార్లకు నిధులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపింది. ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలను పక్కన పడేశారు. తెలంగాణకు జాతీయ విద్యా సంస్థల కేటాయింపులకు సంబంధించి ఎలాంటి పురోగతి లేదు. తెలంగాణ కోసం ఏమి చేయదల్చుకున్నారో చెప్పాలి. అవసరమైతే కేంద్రంతో కొట్లాడి తెలంగాణఆత్మగౌరవం చాటడంలో కేంద్రమంత్రులు ముందు నిలబడాలి. తెలంగాణ ఫస్ట్..తరవాతే రాజకీయం అన్నది పంథా కొనసాగాలి. ఇక్కడ కాంగ్రెస్ ఉన్నా, రేపు బిజెపి వచ్చినా అభివృద్ధి జరగాలి.

# సినిమా..

## ఓజీ కోసం వన్స్‌మోర్ అంటోన్న పవన్ కల్యాణ్..



టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. పొలిటికల్ కమిట్‌మెంట్స్ కారణంగా ఆలస్యమవుతూ వచ్చిన సినిమాలు ఒక్కోటిగా పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ఇప్పటికే విడుదలైన హరిహరవీరమల్లు పార్ట్ 1 బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ప్రస్తుతం ఉస్తాద్‌భగత్ సింగ్, ఓజీ సినిమాలను కూడా పూర్తి చేయడంపైనే తన ఫోకస్ అంతా పెట్టాడు. అయితే కెరీర్‌లో తొలిసారి పవన్ కల్యాణ్ ప్రమోషన్స్‌లో పాల్గొన్నాడని తెలిసిందే. నిర్మాత ఏఎం రత్నం విజ్ఞప్తి మేరకు పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు కోసం ప్రమోషనల్ ఈవెంట్స్‌కు ఎక్కువ సమయం కేటాయించాడు. కాగా సుజిత్ డైరెక్షన్‌లో నటస్తున్న ఓజీ కోసం కూడా ఇదే రూట్‌ను ఎంచుకోబోతున్నాడట. ఓజీపై బజ్‌ను మరింత పెంచేలా ఇంటర్వ్యూల్లో పాల్గొనాలని ప్లాన్ చేస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త రౌండప్ చేస్తోంది. మరి ఇదే నిజమైతే సినిమాగురించి ఎలాంటి విషయాలు ప్రేక్షకులు, అభిమానులతో షేర్ చేసుకుంటాడనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇమ్రాన్ హష్మీ, అర్జున్‌దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డీవీ దానయ్య నిర్మిస్తున్నారు.

## విశ్వంభర సెట్స్‌లో చిరంజీవితో మౌనీ రాయ్..






మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'విశ్వంభర' షూటింగ్ చివరి దశకు చేరింది. 'వాల్తేరు వీరయ్య', 'భోళా శంకర్' తర్వాత చిరంజీవి నుంచి వస్తున్న ఈ భారీ ఫాంటసీ ఎంటర్‌టైనర్‌పై ప్రేక్షకుల్లో, ముఖ్యంగా మెగా ఫ్యాన్స్‌లో భారీ స్థాయిలో అంచనాలు ఉన్నాయి. వింటేజ్ చిరు మేజిక్‌ను మళ్లీ వెండితెరపై చూపించే ప్రయత్నంగా ఈసినిమాను తెరకెక్కిస్తున్నారు. 'బింబిసార' వంటి బ్లాక్‌బ స్టర్ ఇచ్చినదర్శకుడు మల్లిడి వశిష్ఠ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తు న్నారు. 14 లోకాల్లో హీరోయిన్ కోసం హీరో చేసే యాత్రే ఈ కథ యొక్క కేంద్ర బిందువుగా తెలుస్తుంది. విశ్వంభర చిత్ర కథకు ప్రేరణగా 'జగదేక వీరుడు అతిలోక సుందరి', 'పాతాళ భైరవి', 'కీలు గుర్రం'చి్ర తాలు నిలిచాయి.

భారీ విజువల్స్, గ్రాఫిక్స్‌తో ఫుల్ స్కేల్ ఫాంటసీ మూవీగా రూపుదిద్దుకుంటోంది. ఈ చిత్రంలో చిరంజీవికి జోడిగా సీనియర్ హీరోయిన్ త్రిష కృష్ణన్ నటిస్తుంది. చాలా కాలం తర్వాత చిరుతో త్రిష కలిసి పనిచేయడం అభిమానుల కు ఇది మంచి సర్‌ప్రైజ్ కావొచ్చు.

ఇక సినిమా స్పెషల్ ఎలిమెంట్‌గా బాలీవుడ్ బ్యూటీ మౌనీ రాయ్ పర్ఫార్మ్ చేయబోయే స్పెషల్ సాంగ్ కానుంది. ఈ పాట చిరంజీవి ఐకానిక్ సినిమా గ్యాంగ్ లీడర్‌లోని ఎవర్‌గ్రీన్ మాస్ సాంగ్ 'రగులుతోంది మొగలిపొద' కు రీమిక్స్ అని తెలుస్తోంది. మౌనీ రాయ్ 'నాగినీ' సీరియల్, 'బ్రహ్మాస్త్ర' వంటి ప్రాజెక్టుల వల్ల ఇప్పటికే మంచి ఫేమ్ సంపాదించగా, ఈ పాటతో టాలీవుడ్‌లో తన క్రేజ్ మరింత పెరుగుతుందన్నదాంట్లో సందేహం లేదు. తాజాగా విశ్వంభర సెట్‌లో చిరంజీవితో కలిసి మౌనీ రాయ్ దిగిన పిక్ ఒకటి బయటకు వచ్చింది. ఈ పిక్ ఇప్పుడు నెట్టింట వైరల్ అయింది. ఈ పిక్‌తో విశ్వంభర చిత్రంలో మౌనీరాయ్ స్పెషల్ సాంగ్ చేస్తుందనే దానిపై ఫుల్ క్లారిటీ వచ్చింది.

## నేను వారితో కలవడం మా ఆయనకి నచ్చదు




అందాల ముద్దుగుమ్మ అనసూయ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. యాంకర్‌గా, నటిగా అశేష ప్రేక్షకాదరణ దక్కించుకుంది. ఇక సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే అనసూయ గ్లామరస్ ఫోటోలు షేర్ చేస్తూ కుర్రాళ్లకి కంటిపై కునుకు లేకుండా చేస్తుంటుంది. ఇక ఇంటర్వ్యూలలో ఆమె ఏ విషయంపైనైన చాలా ఓపెన్‌గా మాట్లాడుతుంది. తాజాగా తన భర్తకి సంబంధించిన కొన్ని విషయాలు చెప్పుకొచ్చి అందరిని ఆశ్చర్యపరిచింది మా ఆయన పర్‌ఫెక్ట్ అని అందరు అనుకుంటారు. కాని ఆయన కూడా అందరి మగాళ్లలాగే . మా ఇద్దరి మధ్య కూడా కొన్ని సందర్భాలలో గొడవలు అయ్యాయి. నేను వెళ్లి కొంతమందిని కలవడం. కొంతమందితో సినిమాలు చేయడం ఆయనకి నచ్చలేదు. ఆ సమయంలో చాలా ఇబ్బందులు పడుతూ గొడవలు పడ్డ సందర్భాలు కూడా ఉన్నాయి.

## అందం కోసం అలా చేయడం తప్పేం కాదు



'ఈ రోజుల్లో అందంగా కనిపించేందుకు ప్రతి ఒక్కరూ కాస్మోటిక్ సర్జరీలు చేయించుకుంటున్నారు. అదేం తప్పు కాదు. అయితే.. ఈ విషయంలో మహిళలను మాత్రమే బ్లేమ్ చేయలేం. కాస్మోటిక్ సర్జరీలను ఆశ్రయిస్తున్న పురుషులు ఈ రోజుల్లో చాలామంది ఉన్నారు. అంతెందుకు సినీ పరిశ్రమలోనే అలాంటి వాళ్లు కోకొల్లలు.' అంటూ బాంబ్ పేల్చారు ఒకనాటి బాలీవుడ్ అందాలతార కాజోల్. ఆమె నటించిన 'సర్ జమీన్' చిత్రం రీసెంట్‌గా ఓటీటీలో విడుదలైంది. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అందం, గ్లామర్ గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు కాజోల్. 'అందం లేనివాళ్లు అందంగా కనిపించాలని కోరుకోవడంలో తప్పేంలేదు. కెమెరా ముందు నటించే అవకాశం ఉన్నప్పుడు, అందం కోసం కొన్ని ప్రయత్నాలు చేయడం సమర్థనీయమే. అలాంటి వారిని జడ్జ్ చేయకూడదు.' అని హితవు పలికారు కాజోల్. వయసు గురించి మాట్లాడుతూ 'ఈ మధ్య నా వయసు కొందరు సోషల్ మీడియా వాళ్లకు సమస్యగా మారింది. నా దృష్టిలో ఏజ్ అనేది ఓ నంబర్ అంతే. జీవించడానికి నాకెన్నో అద్భుతమైన సంవత్సరా లు ఇంకా మిగిలివున్నాయి.' అంటూ పేర్కొన్నారు కాజోల్.

## అక్షయ్ కుమార్ బిజినెస్ భలే బాగుందిగా..



సినీ నటులు సినిమాలతో పాటు ఇతర మార్గాల్లో కూడా తమ ఆదాయాన్ని పెంచుకునేందుకు ఎప్పటికప్పుడు కొత్త రూట్లు వెతుక్కుంటారు. బ్రాండ్ ఎండార్స్‌మెంట్లు, ఫ్యాషన్ లైన్‌లు, ఫుడ్ బ్రాండ్లు ఇలా విభిన్న రంగాల్లోకి అడుగుపెడతారు. అలాంటి వ్యాపార చాతుర్యం చూపిస్తున్న వారిలో బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ ముందు వరుసలో ఉన్నారు. తాజాగా ఆయన ఒక క్రేజీ బిజినెస్ ద్వారా వార్తల్లో నిలిచారు. అదే రియల్ ఎస్టేట్ ట్రేడింగ్. తక్కువ ధరకు ఫ్లాట్లు కొనుగోలు చేసి, మార్కెట్ విలువ పెరిగిన తర్వాత వాటిని అమ్మేస్తూ భారీ లాభాలను గడిస్తున్న ఆయన, ఈ రంగంలో తన తెలివితేటలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఇటీవల అక్షయ్ కుమార్ ముంబై బోరివలి ప్రాంతంలో ఉన్న రెండు అపార్ట్‌మెంట్లను రూ. 7.10 కోట్లకు అమ్మారు. ఈ ఫ్లాట్లు ఆయన 2017లో కొనుగోలు చేశారు. కాలక్రమేణా వీటి విలువ భారీగా పెరగడంతో ఇప్పుడు సుమారు 92% లాభంతో విక్రయించగలిగారు. మొదటి అపార్ట్‌మెంట్‌ను అక్షయ్ రూ. 3.02 కోట్లకు కొనగా, ఇప్పుడు అది రూ. 5.75 కోట్లకు అమ్మారు. స్టాంప్ డ్యూటీగా రూ. 34.50 లక్షలు, రిజిస్ట్రేషన్ ఖర్చులు రూ. 30,000 చెల్లించారు. రెండో అపార్ట్‌మెంట్‌ను రూ. 67.90 లక్షలకే కొనుగోలు చేసిన ఆయన, ప్రస్తుతం దాన్ని రూ. 1.35 కోట్లకు విక్రయించారు. ఇందులో స్టాంప్ డ్యూటీ రూ. 6.75 లక్షలు, ఇతర రిజిస్ట్రేషన్ ఖర్చులు కూడా ఉన్నాయి. ఇది మాత్రమే కాదు. ఈ మార్చిలో అక్షయ్ కుమార్ అదే బోరివలి ఏరియాలోని మరొక రెండు ఫ్లాట్లను రూ. 6.60 కోట్లకు విక్రయించారు. అలాగే, ఏప్రిల్‌లో ముంబై లోయర్ పరేల్ ప్రాంతంలోని ఓ ఆఫీస్ స్పేస్‌ను రూ. 8 కోట్లకు అమ్మారు. ఈ వరుస ఆస్తుల విక్రయాలను చూస్తుంటే అక్షయ్ కుమార్ రియల్ ఎస్టేట్‌ను కేవలం హాబీగా కాకుండా సీరియస్ బిజినెస్‌గా తీసుకుంటున్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది. నటనతోపాటు ఇలా వ్యాపారంలోనూ విజయాలను సాధిస్తూ అక్షయ్ తనలోని మరో కోణాన్ని ప్రేక్షకులకు పరిచయం చేస్తున్నారు.

## స్టంట్ మాస్టర్‌తో గోపీచంద్ కొత్త సినిమా..!



గతేడాది బీమా, విశ్వం సినిమాలతో ప్రేక్షకులకు హాయ్ చెప్పాడు గోపీచంద్. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద గోపీచంద్ అభిమానులు, మూవీ లవర్స్‌ను నిరాశ పరిచాయి. ప్రస్తుతం గోపీచంద్ ఘాజీ ఫేం సంకల్ప్‌రెడ్డి డైరెక్షన్‌లో చేస్తున్న సినిమాపై ఫోకస్ పెట్టాడు. ఈ మూవీ ప్రొడక్షన్ దశలో ఉంది. కాగా ఈ ప్రాజెక్ట్ సెట్స్‌పైకి వెళ్లే కంటే ముందే గోపీచంద్ మరో సినిమాను గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడంటూ ఓ వార్త ఇప్పుడు నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఇంతకీ ఈ సారి గోపీచంద్ సినిమా చేయబోతుందెవరితోనో తెలుసా..? పాపులర్ ఫైట్ మాస్టర్ వెంకట్‌తో ఈ సినిమా ఉండబోతుందట. ఈ మూవీతో వెంకట్ డైరెక్టర్‌గా మారబోతుండటం విశేషం. హై ఆక్టేన్ యాక్షన్ ఎలిమెంట్స్ తోపక్కా మాస్ ఎంటర్‌టైనర్‌గా సాగనుందని ఇన్‌సైడ్ టాక్. డాకు మహారాజ్, భగవంత్ కేసరి సినిమాలకు అదిరిపోయే స్టంట్స్ కంపోజ్ చేశాడు వెంకట్. ఈ ఫైట్ మాస్టర్ చెప్పిన స్క్రిప్ట్ నచ్చడంతో వెంటనే ఓకే చెప్పేశాడట గోపీచంద్. ఈ చిత్రాన్ని యాత్ర, యాత్ర 2 లాంటి పొలిటికల్ బయోపిక్స్ తెరకెక్కించిన 70 ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించనుందని సమాచారం. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే ఆగస్టు 9వ తేదీన ఈ సినిమా ప్రకటన కూడా ఉండనుందని తెలుస్తోంది. మొత్తానికి గోపీచంద్ ఈ సారి ఫైట్ మాస్టర్ చెప్పిన కథతో సిల్వర్ స్క్రీన్‌పై ఎలాంటి మ్యాజిక్ చేయబోతున్నాడన్నది సర్వత్రా ఆసక్తికరంగా మారింది. కొత్తదనంతో కూడిన సినిమాను ప్రేక్షకులకు అందించాలని చూస్తున్న గోపీచంద్ మరి ఈ సారి రూట్ మార్చి స్టంట్ మాస్టర్‌తో చేయబోతున్న సినిమా ఎలా ఉండబోతుందో చూడాలి.

## మినీ స్కర్ట్‌లో అషు గ్లామర్ బ్లాస్ట్



టాలీవుడ్ గ్లామర్ వరల్డ్‌లో అడుగుపెట్టిన తర్వాత అషు రెడ్డి స్టైల్, స్వాగ్‌కి ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఏర్పడింది. బిగ్ బాస్ షోలో తన ఉత్సాహభరితమైన బాడీ లాంగ్వేజ్‌తో అందరి దృష్టిని ఆకర్షించిన ఈ బ్యూటీ, తాజాగా తన గ్లామరస్ లుక్స్ తో మరోసారి నెట్టింట తెగ దూసుకుపోతోంది. షేర్ చేసిన ఫోటోషూట్‌లో అషు రెడ్డి రెడ్ కలర్ ఫ్లోరల్ టాప్, బ్లాక్ మినీ స్కర్ట్‌లో స్టన్నింగ్‌గా మెరిసిపోయింది. ఈ లుక్‌లో ఆమె వేషధారణ మాత్రమే కాదు, హైహీల్స్, హెయిర్ ఫ్లిప్, ఎక్స్‌ప్రెషన్లు అన్నీ కలసి ఒక స్టైలిష్ స్టేట్మెంట్ లా మారాయి. "నా హీల్స్ నిన్ను ఎత్తుగా చేస్తాయని నాకు తెలుసు. అనే క్యాప్షన్‌తో ఆమె పోస్ట్‌కి యూత్ నుంచి రెస్పాన్స్ జెట్ స్పీడ్‌లో వచ్చింది. వేలల్లో లైకులు, ఆకట్టుకునే కామెంట్లతో ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ లుక్ చూస్తే క్లాస్‌కు గ్లామర్ ఎలా జోడించాలో అషుతో నేర్చుకోవాలి అంటున్నారు నెటిజన్స్. ఇక అషు కెరీర్ విషయానికొస్తే, సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చిన ఈ బ్యూటీ, డబ్‌స్మాష్‌తో మొదలైన ప్రయాణం టీవీ నుంచి సినిమాల వరకు విస్తరించింది. బిగ్ బాస్ సీజన్ 3 ఆమెకు మంచి గుర్తింపు తీసుకువచ్చింది.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215